జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు.

సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి

Regd. No. H. NL.

స్థాపితం: 1930

సంపుటి: 57 సంచిక: 48

28-11-1986

శుక్రవారం

10 పేజీలు రూపాయి

ఏకాకిగా పోటీజేసిన 1983 కంటే మిత్రపక్షాలు కలిసిన 1985లో సీట్లు ఓట్లు ఎక్కువ రాలేదు- మూడు ప్రతిపక్షాలు దూరమైన నేడు

రాష్ట్రంలో రెండు కమ్యూనిస్టుపార్టీల మధ్య పొత్తు సాధ్యపడదని తేలిపోవడంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, ముఖ్యంగా మండల ఎన్నికలలో, ముఖాముఖి పోటీలు వుండవనే అనుకో వచ్చు. ప్రధానమైన కమ్యూనిస్టుపార్టీలు రెండూ, కమ్యూనిస్టుపార్టీ (సి పి ఐ), మార్క్సిస్టుపార్టీ (సి. పి. ఎం.) కూడ మండల ఎన్నికలలో కలిసి పోటీచేసే అవకాశాలపై కార్యదర్శి వర్గాలు గత వారం రెండురోజులపాటు చర్చించాయి. చివికిపోవడానికే ఇరువురూ సంతోషంగా అంగీకరించారు. ఆ మేరకు రెండుపార్టీల కార్యదర్శులు శ్రీ నల్లమల గిరిప్రసాద్ (సి. పి. ఐ), శ్రీ రావు బాలగంగాధర రావు (సి. పి. యం.) ఒక సంయుక్త ప్రకటనకూడ చేశారు. 1983 లో ఒక్క సారి మినహా ఉభయ కమ్యూనిస్టుపార్టీలు గత పాతికేళ్ళుగా ఎప్పుడూ కలిసి పోటీ చేసిందిలేదు. అందువల్ల ఇప్పుడు మండల ఎన్నికలలో కలవరాదని మళ్లీ తీర్మా నించుకోవడంలో విశేషంలేదు. అయినా

750 మండలాలో స్థాయట- తెలుగుదేశీయుల అంచనా!

రెండు కమ్యూనిస్టు పార్టీల నిర్ణయం రాష్ట్రంలో వామపక్షాలపట్ల, వామపక్ష భావాలపట్ల అభిమానం వున్నవారికి విచారం కలిగించింది. నమ్మకం రెండు పార్టీలు మడతు ఇస్తున్నా, అందులోకూడ రెండు పార్టీలకు ఒకే అభిప్రాయంలేదు. నిజానికి కమ్యూనిస్టు ఉద్యమం మన రాష్ట్రంలో ఇప్పుడు చెప్పుకోదగినంతగా లేదు క్రమేపి క్షీణించిపోతున్నది. కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలకే అది పరిమితమైంది. అయితే మండలఎన్నికలలో, ఇతర స్థానిక ఎన్నికలలో కమ్యూనిస్టులు ముఖ్యంగా సి. పి. ఐ. ఒక విధంగా కీలకమైన పాత్ర నిర్వహించే అవకాశం లేదు. మండలాల పరిమాణం చిన్నది కావడంవల్ల ఓటర్ల సంఖ్య కొద్దివేలకే

మా హైదరాబాదు ప్రతినిధి

(సుమారు 30 వేలు) పరిమితం కావడం వల్ల, బహుముఖ పోటీలు జరిగేపక్షంలో కొన్నివందల ఓట్లున్నా, అవి జయాప జయాలను నిర్ణయిస్తాయి. అటువంటి ఓట్లు సి.పి.ఐ. కి కనీసం 250 మండలాలలో వున్నాయని ఆ పార్టీ నాయకుల అంచనా. మార్క్సిస్టు పార్టీకి రెండు, మూడు జిల్లాలలో బలం కేంద్రీకృతమైవుంది. ఖమ్మం నల్గొండ జిల్లాలలో ఆ పార్టీ ప్రాబల్యం ఎక్కువకాగా; గుంటూరు, కృష్ణ మహ బూబ్ నగర్, నెల్లూరు, పశ్చిమగోదావరి

—కొరవ 6వ పేజీలో

'అన్న' కటౌటును 'తమ్ముళ్లే' తగులబెట్టారు!

జిల్లా తెలుగుదేశంలో ముఠాతత్వం పోట్లాటగా కొట్లాటగాకూడా పరిణమిస్తున్న విషయం పాఠకులకు కొత్తగాదు. మంత్రి

కొండాపురంలో వీధినబడిన తెలుగు తమ్ముళ్లు

ఒక్కడు ఒకటే: శాసనసభ్యులందరు ఒకటే అనేది రచ్చకెక్కిన సత్యం. కాని మండల ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఎక్కడికక్కడ అంతర్గతంగా మునుగులో గుద్దులాటగా వుండిన తెలుగుదేశంలో ముఠా తగాదాలు ఇప్పుడిప్పుడే ముసుగు తొలిగించుకొని వీధిన బడుతున్నాయి. నాయకుల సమక్షంలో ఒకరిమీద ఒకరు దుమ్ము పోసుకోవడమే కాదు. నాయకుల కళ్ళముందే, బహిరంగంగానే నలుగురు నవ్విపోతారనికూడా లేకుండానే నానా బీభత్సంగా వ్యవహరిస్తున్నారు.

గతవారంలో తెలుగుదేశం నాయకుడు శ్రీ తుమ్మల చౌదరి రాకసందర్భంలో కొండాపురంలో తెలుగుదేశం ని ఒక వర్గం దాదాపు ఇరవై అడుగుల ఎత్తు వుండిన ముఖ్యమంత్రి రామారావు కటౌటును, బ్యానర్లను తునాతునకలుచేసి, తనుపుకచ్చ చొక్కాలుకూడా వాటికికలిపి దహనకాండజరిపి తమ అక్కసు వెళ్ల డించుకున్నారట. గతపర్యాయంకాబోలు రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి తన నియోజకవర్గంలో పర్యటిస్తూ విడవ లూరుకు పోయినపుడు ఆయన కారును నిలిపి తెలుగుదేశం అభిమానులుకొందరు తచ్చచొక్కాలుతీసి కారుముందు వేసి తగులబెట్టారట. ఇవి కార్యకర్తలు అభి మానంనే సామాన్యులుచేసిన అఘా యిత్యాలు. క్యాబినెట్ లో నంబర్ టు, పార్టీలో పెద్దతమ్ముడు అయిన మంత్రి శ్రీనివాసులురెడ్డి మొన్న తనపర్యటనలో బహిరంగసభల్లోనే పార్టీలోని గ్రూపుగాథ లను గుప్పించి వదిలారట!

కావలిశాలూవాలో కొండకనాయుడు-రామానాయుడు మధ్య విభేదాలు వచ్చి

—కొరవ 6వ పేజీలో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముత్తుకూరు

బంగారు నగలు వేలము

దిగువ తెలుపబడిన నంబర్లుగల బంగారు నగలు 4-12-86 తేది సాయంత్రం 3 గంటలకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ముత్తుకూరు శాఖ కార్యాలయ ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును. కావున వేలములో పాల్గొనదలచినవారు వచ్చి పాల్గొన వచ్చును. ఇతర వివరము లకు క్రింది చిరునామా ప్రకారము వచ్చి కలుసుకోండి. వేలము ఎలాంటి కారణములు తెలుపకుండ తిరస్కరించుటకును, మరియు వేలము తేది వాయిదా వేయుటకును బ్యాంకువారికి సర్వహక్కులు గలవు

AGL Gold Loans

9/477	9/668	9/790	9/800	9/812	9/919
9/1130	9/1337	9/1451	1/1505	9/1653	9/1657
9/1670	9/1679	9/1680	10/95	10/99	10/104
10/153	10/155	10/189	10/210	10/218	10/280
10/281	10/290	10/295	10/304	10/308	10/320
10/330	10/344	10/358	10/374	10/376 and	
10/382					

-బ్రాంచి మేనేజరు

మా ఖాతాదారులకు క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

'86 క్రిస్టమస్ స్పెషల్

క్రిస్టమస్ బెల్ కేక్-సియోల్ రాబిట్ కేక్

డబుల్ బెల్ కేక్-ఆరంజిపీల్-లెమన్‌టర్ట్స్

'87 కేక్స్ స్పెషల్

శ్రీహరి ఆనందనిలయం గిఫ్ట్ బాక్స్‌లో లభించును.

గమనిక : శ్రీవారి గిఫ్ట్ బాక్స్‌లు స్టాకు ఉన్నంతవరకే.
ప్రయారిటి రిజిస్ట్రేషన్ వసతి కలదు.

పూర్ణా బ్రెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ కం.

నెల్లూరు-ఫోన్ : 3498

మేనేజింగ్ పార్టనర్

కె. ప్రభాకరరావు

CFTRI (Madras) DATB

University of Agricultural Sciences, Bangalore

రాజకీయ విశ్లేషణలో సిద్ధహస్తుడైన

జర్నలిస్టు జి. కె. రెడ్డి



నవంబరు 19 - జర్నలిస్టు జి. ముఖ్యంగా ఆంధ్ర జర్నలిస్టులకు మరో హర్షదాయకమైన వార్త. ఈ మధ్యనే ప్రఖ్యాత పాత్రికేయుడు శ్రీ జి.కె. రెడ్డిని ఆంధ్ర విశ్వవిద్యాలయం డి. లిట్. బిరుదంతో గౌరవించింది. 19 తేది మద్రాస్ రాజా లక్ష్మీ ఫౌండేషన్‌వారు జి.కె. రెడ్డి గారిని సన్మానించింది. దేశఖ్యాతుడైన ఒక జర్నలిస్టుకు, అందునా తెలుగువాడైన జర్నలిస్టుకు సన్మానం జరగడం తెలుగుదేశంలోని ప్రతి పాత్రికేయునికి ముదమునుగూర్చే విషయమే గదా! శ్రీ దాశరథిని జర్నలిస్టుగానో, లేక చిత్ర దర్శకుడుగానో ఆయన కూ కళా ప్రపూర్ణ బిరుదం ప్రసాదించింది ఆంధ్ర విశ్వవిద్యాలయం; వారిద్దరికే కాదు, పట్టింది బంగారమయ్యే వ్యాపారిగా కంటే 'ఈనాడు' ఛీఫ్ ఎడిటరుగానే తెలుగువారికి తెలిసిన శ్రీ సిహెచ్. రామోజీరావుగారికి కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయం డి. లిట్. ప్రదానం చేసింది. మమ్మడిగితే గవాస్కర్ కోసం 'క్రీడా ప్రపూర్ణ' పురస్కారాన్ని సృష్టించినట్లే రామోజీరావుగారి వ్యాపారప్రతిభకోసం ఏదైనా బిరుదాన్ని సృష్టించి ప్రదానం చేసివుంటే బాగుండేది. జర్నలిస్టులుగా జి. కె. రెడ్డిని, రామోజీరావును సమానస్థాయిలో తరిగణించడంలోని ఔచిత్యమేమిటో విశ్వకళాపరిషత్తు పెద్దలకే తెలియాలి!

మద్రాసులో శ్రీ పి. వి. రమణయ్య రాజా 1979లో ఏర్పాటుచేసిన శ్రీ రాజా లక్ష్మీ ఫౌండేషన్‌వారు ప్రతిసంవత్సరం వివిధరంగాలకు చెందిన ఒక ప్రముఖుణ్ణి సన్మానిస్తుంటారు. పదిహేనువేల రూపాయల నగదు, అభినందనపత్రం; అమెరికా లోని తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ తరఫుంగా శ్రీ కె. వి. రావు, శ్రీమతి జ్యోతి రావుల ఆహ్వానంతో అమెరికా పర్యటనావకాశం.... ఇవీ ఆ సన్మానవివరాలు. ఈ సారి ఫౌండేషన్‌వారు 'హిందూ'

—తరువ 8 వ పేజీలో

మద్రాసు రాజా లక్ష్మీ ఫౌండేషన్ సన్మాన సభలో పెద్దల ప్రశంసలు

గొప్ప అవకాశం

మంచి కాలనీలో మోడరన్ హౌసెస్

తల్పగిరి కాలనీ - నెల్లూరు.

నెల్లూరు నుండి మద్రాసు పోవు ట్రంకురోడ్ అనుకొని, ఆటోనగర్ ప్రక్కన 60'×40' సైజు ప్లాట్లలో 500 చ.అ. బిల్డింగ్ కట్టి ఇవ్వబడును. మొజాయిక్ ఫ్లోరింగ్, ఎలక్ట్రిసిటీ వైరింగ్, సిటి సౌకర్యములు కల్పించబడును.

ప్లాట్ ఖరీదు రూ. 15000-00

కట్టుబడి ఖరీదు రూ. 60000-00

రూ. 75000/-లను 5 సులభ వాయిదాలుగా చెల్లించు సౌకర్యము కలదు.

ఇందులో గ్రూపుకు 50 ఇండ్ల వంతున 4 గ్రూపులుగా కన్‌స్ట్రక్షన్ జరుగును. మొదటిగ్రూప్ 15-1-87 లో మొదలుపెట్టబడును. కావలసినవారు ముందుగా రిజర్వుచేసుకోవలెను. *1-12-86* నుండి *5-12-86* వరకు మొదటిగ్రూపుకు రిజర్వేషన్లు జరుగును. బ్యాంకు ఉద్యోగులకు ప్రాముఖ్యము, లోను కావలసిన వారికి లోన్ సదుపాయము ఏర్పాటు చేయబడును.

ప్లాట్లు చూడగోరువారికి వాహన సౌకర్యము కలదు.

రిజర్వేషన్లు : 2వ గ్రూప్ *15-12-86* నుండి *20-12-86* వరకు
3, 4 గ్రూప్స్ *25-12-86* నుండి *5-1-87* వరకు

వివరాలకు :

జె. ఎల్. నారాయణ
ఊర్వశి కాంప్లెక్స్
కాపువీధి, నెల్లూరు. ఫోన్ : 6729

పినాకిని తీరం

ఇదేమి దౌర్భాగ్యం?

సాహిత్యవేత్తలకు, సాహిత్య పోషకులకు, సాహితీ అభిమానులకు, సాహితీ సభలకు నెల్లూరంటే రాష్ట్రంలోనే పేరు; పుత్త పేరేమిటి మోత! బయట దఫులే కాని, పేరు ప్రఖ్యాతులేగాని, ఇక్కడ పరిస్థితి చూస్తేమాత్రం నిరుత్సాహం కలుగుతుంది.

పేరుపొందిన కవులు, పండితులు, విమర్శకులు, పోషకులూ వున్నమాట నిజమే. యాభైఏళ్ళనుండి మొదట తిక్కన జయంతిగా, తరువాత కవిత్రయ జయంతులుగా ఏటా క్రమం తప్పకుండా జరుగుతూ, రాష్ట్రంలోని కవి పండితులెందరో సత్కారాలందుకున్నారు. శ్రీనాథుడు, పోతన, కవికోకిల మున్నగువారి జయంతులు కూడా ప్రతి సంవత్సరం జరుగుతూనే వున్నాయి. వర్ధమాన సమాజం గ్రంథాలయానికి ప్రవర్తన లేదుగాని, సాహిత్య కార్యక్రమాలలోమాత్రం దానికి ఒక్కరోజుకూడా తీరికుండడంలేదు.

కాని సాహిత్య సభలంటే విద్యావంతులలో సైతం బొత్తిగా అనక్తి లేకుండా పోయిందేమిటిపుడులోనే ఎందరోకవులు, విద్యార్థులు అధ్యాపకులు వున్నారు. వారిలో పదవవంతు అయినా సాహిత్య సభలకు రాగలిగితే టపుణహాలు పడుతుందా? కాని అదేమి దౌర్భాగ్యమో పదిమందికూడాకనపడడంలేదు. సాహిత్య సభల నిర్వాహకులకు పరిస్థితి ఎంత నిరుత్సాహజనకంగా, నిరాశాపూరితంగా వున్నదంటే- వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి మొన్న వావిళ్ళ శతవార్షిక సభలో మాట్లాడుతూ ఇటువంటి సభలను ఇక మానుకోవడం మంచిదా అనే అభిప్రాయం రోజురోజుకు దృఢపడుతున్నదన్నారు. ఎంత విరక్తి కలగకుంటే అటువంటి మాట ఆయన నోటివెంట వస్తుంది?

ఆచార్య దివాకర్ల వెంకటావధానిగారి ఉపన్యాసామృతాన్ని సింహపురి సాహితీప్రియులే కాదు సామాన్యజనంకూడా ఎన్నోసార్లు గ్రోలివున్నారు. ఇటీవల ఆయన సంతాపసభ జరిగితే హాజరైన ప్రేక్షకుల సంఖ్య అక్షరాలా పదిహేను. సహస్రాధిక సంస్కృత ఆంధ్ర గ్రంథాలను ప్రచురించి భాషోద్ధారకుడనే బిరుదును పొందిన మాన్యుడు వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి శతజయంతి సభకు వచ్చినవారు, మరుపూరువారి లెక్క ప్రకారం, పన్నెండుమంది! మనసాహిత్యప్రియత్వం ఇదే అయితే అగస్త్యరెడ్డి వెలిబుచ్చినట్లు సాహిత్య సభలు జరపకుండడమే మరుపుగదా! కవిత్రయ జయంతుల వంటి సభలకైనా పదిమంది వస్తున్నారంటే వుపన్యాసకులు పేరుగలిగిన బయటవారు కావడం ఒక కారణమైతే, గోపాలరెడ్డిగారి ఆధ్వర్యం మరొక ముఖ్య కారణం.

మంత్రులసభలంటే మూగుతున్నారు. 25 తేది పట్టాభిరామరెడ్డిగారి రీడింగు రూంలో వావిళ్ళ సభ: పదిమంది హాజరు! ప్రక్కనే టవునుహాలులో మంత్రి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్న తెలుగు విశ్వవిద్యాలయం- సిఫ్కావారి సభ: హాలు కిటకిటలాడి పోయింది! నాటికలు, నృత్యాలు అంటే విరగబడి వస్తున్నారు; హరికథలు, పురాణాలు అంటే ఆడ మగ హాలు పట్టడంలేదు. స్వాములవారు, దేవుళ్ళు, యజ్ఞాలు యాగాలు అంటే పిచ్చిగా పొర్లబడుతున్నారు. మరి సాహిత్యపరమైన, విజ్ఞానదాయకమైన సభ అంటే కిట్టి తిరిగిచూడరు! ఇదేమి దిగజారుడు? ఇటీవల ఒకరు చెప్పినట్లు రట-ఎంతోమందికవులు ఎన్నోకావ్యాలు వ్రాస్తున్నారు, పుస్తకాలు వస్తున్నాయి. ఇవన్నీ నిలుస్తాయా? ప్రజలు చదువుతారా? అసలు తిక్కనను జనం మరచిపోకుండా వుంటారా? భారత భాగవతాది పుస్తకాలను అచ్చువేసేవారుంటారా? అవి కాలగర్భంలో కలసిపోకుండా వుంటాయా?- అవ్యక్త భావాలు ఈ విధంగా అవేదనకో రొదాయట సాహిత్యంపట్ల అనక్తి, అభిరుచి కల్గిన ప్రతిఒక్కరిలో ఇటువంటి వైరాగ్యమే కల్గుతున్నది.

ప్రజలు సెక్సు క్రైం కథల వ్యామోహితులై పోతున్నారా, మరీ అక్షరజ్ఞానం కల్గిన స్త్రీలలో ఈ వెర్రి విపరీతమై పోయింది. సినిమాపిచ్చికూడా హద్దులు దాటింది. కథా సాహిత్యానికి, సినిమాలకుతప్ప ఈనాడు ప్రజల్లో ఇక దేనికి చెలామణిలేదు దినపత్రికలుసైతం సీరియల్ కథలతో, క్యాబరే డ్యాన్సర్ల జీవిత కబుర్లతో, సినిమా పేజీలతో కాలక్షేపం చేయవలసిన దుర్గతి ఏర్పడింది. వంద సంవత్సరాలపాటు సాహిత్య సేవజేసిన వావిళ్ళవారినిగూర్చి మన దినపత్రికలు ఒక ప్రత్యేక వ్యాసాన్నికూడా ప్రకటించలేకపోయాయంటే ఏమనుకోవాలి? అటువంటివి పాఠకులకు రుచించవని, వాటికి కేటాయించే స్థలం దండగనే అభిప్రాయం ఏర్పడబట్టేగదా? ఒక్క బి. యస్. ఆర్. కృష్ణగారు మాత్రం ఆంధ్రజ్యోతిలోని తన శీర్షికలో వావిళ్ళవారి సేవలను సంస్మరించాడనుకోండి! దీనికి పత్రికలను నిందించలేము; వ్యాపారదృష్టితో నడపగలిగితేతప్ప ఈ రోజుల్లో పత్రికలు బ్రతకవు. బ్రతకాలంటే అభిరుచులనుగుణంగా మారక తప్పదుగదా!

విద్యార్థులను, యువకులను చౌకబారు సాహిత్యపు దాపల్యం నుండి మరలించి వారిలో వ్యక్తి త్వౌన్నత్యానికి, వికాసానికి, విజ్ఞానికి దోహదకరంకాగల సాహిత్యము, చరిత్ర సంస్కృతి, శాస్త్ర, కళా రంగాలకు చెందిన గ్రంథాలు, ప్రసంగాలు, చర్చల పట్ల అనక్తిని పెంపొందించే మార్గాలు అన్వేషించడం అవసరం కాదా? ఈ విషయంలో రేడియో, టి.వి.లు ఎంతగానో కృషి చేస్తున్నాయి, వాటినికూడా మనవారు సద్వినియోగం చేసుకోవడంలేదు. రేడియో అంటే కొందరికి పాటలువినే సాధనం; ఏ స్టేషన్‌లో సినిమాపాటలుంటే దాన్ని పెట్టుకోవడం, తర్వాత తీసివేయడం అలవాటు అట్లనే టి. వి. కూడా: అది కొందరి అభిప్రాయంలో కేవలం సినిమాలు, చిత్రహార్లు, చిత్రమాలలు చూసే పుపకరణం. ముఖ్యంగా మన యువతీయువకుల్లో మార్పు తీసుకరావడానికి ప్రయత్నం జరగాలి!

NJR

జమీన్‌రైతు

నిజమైన నేస్తం

ఆపదలో ఆదుకున్నవారే నిజమైన స్నేహితులు. వ్యక్తుల మధ్య అయినా, దేశాలమధ్య అయినా స్నేహిత ధర్మం అనేది ఇదే. ఈ కోణంనుండి చూచినపుడు భారతదేశానికి నిజమైన నేస్తం సోవియట్ రష్యా. అందువల్లనే రష్యా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గోర్బచేవ్ 25 తేది ఢిల్లీ వచ్చినపుడు ఆయనకు అంతటి అర్థవంతమైన స్వాగతం లభించింది.

రష్యా నాయకులు మనదేశానికి రావటం ఇది కొత్తకాదు; రెండుదేశాల మధ్య స్నేహబంధమూ ఈనాటిదికాదు. 1955 లో కృశ్చేవ్-బుల్గానిన్ ప్రప్రథమంగా మనదేశంలో విస్తృతంగా పర్యటించింది మొదలు, తరచూ రష్యా అధినేతలు మనదేశం వస్తున్నారు; గత ముప్పయ్ ఏళ్ళలో మనదేశం సందర్శిస్తున్న రష్యా అధిపతులలో గోర్బచేవ్ బహుశా పన్నెండవవారు. అట్లనే జవహర్లాల్ నెహ్రూ మొదలు రాజీవ్‌గాంధీ వరకు మన ప్రధానులు, నాయకులు రష్యాకు పోయివస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆత్మీయులమధ్య రాకపోకలవలె రష్యా-భారత నాయకుల సందర్శనలు సర్వసామాన్యమైపోయాయి. ఇరుదేశాలమధ్య స్నేహంకూడా విడరానంత దృఢతరమైపోయింది.

రాకపోకల లాంఛనాలు, పరస్పర గౌరవ మర్యాదలేకాదు; రెండుదేశాలమధ్య స్నేహం రష్యాకు ఇండియా వంటి పెద్ద ప్రజాస్వామ్య దేశపు సాహచర్యం లభించడము, ఇండియాకు అభివృద్ధి, రక్షణ తదితర విషయాల్లో రష్యావంటి అత్యంత అభివృద్ధి చెందిన అగ్రరాజ్యపు సహాయ సహకారాలు అందడము, అవి దినదినాభివృద్ధి చెందడముకూడా జరుగుతున్నది. ఒకప్పుడు కమ్యూనిస్టుపార్టీ వైఖరి, విధానాలవల్ల రష్యా పట్ల భారతప్రజల్లో అంతటి సుముఖత, అమెరికాపట్ల అంత వ్యతిరేకత లేకపోయినా అవసర సందర్భాలలో, ఆపదసమయాల్లో రష్యా స్నేహహస్తం అందివ్వడం, అమెరికా మన శత్రువులకు సహాయంగా నిలవడంమూలంగా, రష్యా భారతీయులకు అత్యంత ఆత్మీయమైపోయింది.

ముఖ్యంగా 1971 బంగ్లాదేశ్ విముక్తిసమయంలో పాకిస్తాన్ మనమీద దండెత్తి, దానికి అమెరికా అండగానిలిచి, దేశభద్రతకు ప్రమాదం ఏర్పడినప్పుడు రష్యా చేసిన సాయాన్ని భారత ప్రజలు ఎన్నటికీ మరువలేరు. అంతకుముందు కాశ్మీర్ సమస్య ఉద్రిక్తంగా పరిణమించి, అమెరికా వంటి తెల్లదేశాలంతా మనకు వ్యతిరేకవైఖరి నవలంబించినపుడుకూడా రష్యా మనపక్షంగా నిలిచి; కాశ్మీర్ మన చేయిదాటిపోకుండా సాయపడింది. దేశస్వాతంత్ర్యానికి, భద్రతకు ప్రమాదం ఏర్పడినప్పుడేకాదు, దేశాభివృద్ధి కృషిలో ముఖ్యంగా పారిశ్రామికీకరణంలో, వాణిజ్యంలో రష్యాసహాయం విలువకట్టలేనిది. భారత ప్రజాహృదయాలను అత్యంతంగా చూరగొన్నవిధంగా రష్యా మనపట్ల స్నేహ సౌహార్దాలతో వ్యవహరిస్తున్నది.

ఇప్పుడుకూడా భద్రతరీత్యా ఇండియాకు పరీక్షాసమయమనే చెప్పాలి. అమెరికా పాకిస్తాన్‌కు భారీయెత్తున అత్యంతాధునికమైన, విధ్వంసకరమైన సాయుధసంపత్తిని సమకూరుస్తున్నది. అణ్వస్త్రాల విషయంలో పాకిస్తాన్‌కు అమెరికా అన్నివిధాల సహాయపడుతున్నది. సైనికంగాగాని, ఆయుధరీత్యాగాని పాకిస్తాన్ బలపడడమంటే ఇండియా భద్రతకు ముప్పు ఏర్పడడమే అవుతుంది. అటువంటి సమయంలో రష్యా అధిపతి గోర్బచేవ్ ఇండియా సందర్శనానికి ప్రత్యేక ప్రాధాన్యత వుంది. వారి రాకవల్ల, భారతదేశానికి అన్నివిధాల అండగా వుండగలమని హామీ ఇవ్వడంవల్ల ప్రజలలో ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నది, ధైర్యం కలుగుతున్నది.

25 తేది ఢిల్లీ వచ్చిన గోర్బచేవ్ ఈరోజు (28 తేది) తిరిగి స్వదేశం పోతున్నారు. భారతదేశపు నిజమైన నేస్తంగావచ్చి సుహృద్భావాన్ని అందించిపోతున్న గోర్బచేవ్‌కు జేజేలు చెప్తున్నాము.

మెదడువాపుకు ఏది సరైన మందు?

మెదడు వాపు అలోపతిలో మందు లేదనుచున్నారు. ముందు జాగ్రత్తచర్యగా హోమియోపతి బెల్లడోనా ఉపయోగపడ్తుందని డాక్టర్లు చెప్పారు. అందరూ దానిని వాడకంమొదలుపెట్టారు. కాని, ఈమధ్య దానిని వాడినందువల్ల జబ్బు కలుగుతుందని ఇంగ్లీసు డాక్టర్లు చెప్పడంతో వాడటం తగ్గించారు. ఎంతోమంది ప్రాణాలు హరిస్తున్న ఈ వ్యాధికి ఏది సరైన మందో డాక్టర్లు తెల్పి చెప్పలేకపోవడం దురదృష్టం. ప్రభుత్వమూ నిర్లక్ష్యంచూపడం మరింత విచారకరం. ఇప్పటికైనా డాక్టర్లు ప్రభుత్వం ఈ విషయంలో సరైన శ్రద్ధవహించి, ఏది సరైనమందో ప్రజలకు తెలియజేయడం అవసరం.

ఇస్కపాలెం -దేవళ్ళ రాధాకృష్ణారెడ్డి

సమ్మె సమంజసంకాదు!

ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఎన్జీఓల విషయంలో హర్షదాయకమైన చర్య తీసుకున్నారు. ఎన్జీవోలు జీవన వ్యయం

జనవాణి

పెరుగుతున్నది, జీతాలు పెంచాలంటారు. ఈ పెరుగుదల 6 లక్షల ఎన్జీఓలకేనా? ఆరుకోట్ల ఆంధ్రులకు లేదా! 6 కోట్ల ఆంధ్రులనుండి పన్నుల రూపములో వసూలు చేసిన ధనాన్ని 6లక్షల మందికి ఇవ్వాలనడం భావ్యమా? వీళ్లకు యూనియన్లున్నాయని విర్రవీగడం మంచిదికాదు. పనిగంటలలో 4 గంటలైనా సరిగా పనిచేయక, ప్రజలను పీడించి లంచాలు గుంజుతున్నారు. ఇటువంటివాళ్ళు ఉన్నంతవరకూ మనదేశం బాగుపడదు. ఇటువంటివాటిని చూస్తుంటే ఎప్పటికైనా మనదేశం అభివృద్ధిచెందిన దేశాల సరసన నిలుస్తుందనడం కలగా అన్పిస్తుంది.

సర్వాయపాలెం -కె. లక్ష్మీధర్‌రెడ్డి

అభినందనీయం

నెల్లూరీయుడు, ప్రతిభావంతుడైన పత్రికా రచయిత అయిన 'ది హిందూ' కరెస్పాండెంట్, శ్రీ జి.కె. రెడ్డికి ఆంధ్రా యూనివర్సిటీవారు డాక్టరేట్ బిరుదు ప్రదానం చేయడం అభినందనీయం. దాదాపు 30 సంవత్సరాలుగా పత్రికా సేవచేస్తూ పాత్రికేయ వృత్తిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఆయన ఈ బిరుదుకు అన్నివిధాల అర్హుడు. రాజ్యలక్ష్మీ ఫౌండేషన్ అవార్డుకూడా అందుకున్న శ్రీ జి.కె. రెడ్డికి నా శుభాకాంక్షలు.

మద్రాసు -సురేష్ సురామ్

ఆర్టీసి చార్జీలు తగ్గించాలి

మైపాడుకు 1 తేది నుండి ఆర్టీసి బస్సులు నడుపుతున్నారు. ప్రైవేటు బస్సులలో మినిమం చార్జీ 50 పైసలు కాగా, ఆర్టీసి బస్సులలో 0-75 పైసలు వసూలు చేస్తున్నారు. అందు చేత ఎక్కువ మంది ప్రయాణీకులు ప్రైవేటు బస్సుల లోనే ఎక్కుతున్నారు.

రైళ్ళలో కనీసదూరం 10 కి.మీ. నిర్ణయించి, చార్జీల విషయంలో కొంత రాయితీవుంది. అదేవిధంగా ఆర్టీసి బస్సులలో కనీసదూరం 5 కి.మీ. నిర్ణయించి, 0 50 పైసలు మినిమంచార్జీ పెడితే అందరికి అందుబాటుగా వుంటుంది.

రాముడుపాలెం -కె. కామసుబ్బారెడ్డి

హెడ్‌పోస్టాఫీసు కౌంటర్లు

నెల్లూరు హెడ్‌పోస్టాఫీసులో స్టాంపుల కౌంటర్లు బయట వరండాలో వున్నాయి. ఆ ప్రదేశం సైకిళ్ళతో నిండివుంటున్నది. అందువల్ల క్యూలో నిలబడి స్టాంపులు కొనేవారికి చాలా అసౌకర్యంగాను, ఇబ్బందిగాను వుంది. సైకిళ్ళు పెట్టుకొనేందుకు ప్రత్యేకంగా స్టాండులున్నా అక్కడ ఎందుకు పెడతారో అర్థంకాదు. లోపల కౌంటర్లు మొదలు ఇవని ప్రాముఖ్యనేందుకు వేసిన బల్లలు, కుర్చీలు ఎమ్. ఎస్. ఓ. లకు ఖాళీ సరిపోతున్నవి చీటితో మిగవారికి ఇబ్బందిగావుంది. ఈ విషయాలను పరిశీలించి, పోస్టల్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

నెల్లూరు -ఎల్. రాజశేఖర్

లైట్లు వెలగడంలేదు

తిక్కరాజువారివీధిలో అంటే 'జమీన్‌రైతు' పత్రికాఫీసు వుండేవీధిలోని లైట్లు దాదాపు రెండునెలలనుండి వెలగడంలేదు. ఆప్రాంతప్రజలు కటిక చీకటిలో నడవాల్సొస్తున్నది. వీధి దూస్తైనా యమురక్.

> ## 50 ఏళ్లక్రితం ఈ వారం
>
> 27-11-1936 "జమీన్‌రైతు" సంచిక తప్పిపోయివుంది; ప్రకటింపబడక గదు, పొరపాటున ఫైలులో చేర్చబడకపోయి వుండవచ్చు. అందువల్ల ప్రతివారం ఇస్తుండిన "50 ఏళ్లక్రితం ఈ వారం" జమీన్‌రైతు విశేషాలను ఈవారం ఇవ్వలేకపోతున్నాము. పాఠకులు గమనించగోరెదము.
>
> —సం. జ. రై.

స్కూటర్లు, సైకిల్ ప్రమాదాలకు నిలయమై పోయింది. వీధికి లైట్లు వేయాలనే విషయం మరచిపోయారేమో మున్సిపాలిటీవారు.

-ఆ వీధివాసి.

మేము-మీరు

"వావిళ్ల" వ్యాసం

7-11-86 సంచికలో ప్రచురించిన డాక్టర్ ఉదాలి నరసింహశాస్త్రి "వావిళ్ళ శతవార్షికోత్సవం" వ్యాసం నన్ను చాల ఆనందింపజేసింది. నా పసితనంలో వావిళ్ళను గురించి మా నాన్నగారి ద్వారా తెల్సుకొన్నాను. వారి సంస్కృతాంధ్ర పుస్తకాలను కొన్ని చదివాను. ఇప్పుడు మీ పత్రికద్వారా ఆయన్ను గురించి వివరంగా ఎన్నో అమూల్యమైన విషయాలు తెలుసుకున్నాను. సాహితీ ప్రియులకు రసవిందు చేస్తుంది వ్యాసం.

అలాగే మీ 'పినాకినీతీరం'లో 'వి.వి. నాయుడు'గారి అనాటి నెల్లూరులోని పుస్తకాల అంగడినిగురించిన వివరణ కూడా బాగున్నది. నెల్లూరులోని పాత సంగతులు తెల్సుకోవడానికి ఎంతగనో ఉపయోగపడుతున్నది ఈ శీర్షిక.

-కె. వి. నాగేశ్వరరావు

నార్తురాజుపాలెం.


నలుపు పాలిథిన్ టార్పాలిన్

పూరి యిండ్లకు, కొళ్ళఫారాలకు మరియు ఉరిసే గృహాలకు అవసరమయ్యే "నలుపు పాలిథిన్ టార్పాలిన్" మావద్ద లభించును.

శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ ట్రేడర్స్
16/609, సుబేదారుపేటరోడ్డు -నెల్లూరు

RELIANCE SHARES
APPLICATION FORMS
AVAILABLE
VISIT FOR
LATEST MARRIAGE VARIETIES
SAFARI & SUIT
MATERIALS ARE
ARRIVED

లేటెస్ట్ సూటింగులు షర్టింగులకు
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి-నెల్లూరు-1



VIMAL
Raymond's Syaram's

మంత్రి శీనయ్యకు కోపం వచ్చింది!

- తుఫాను నిధులు రెండేళ్లలో కష్టపడి 40 లక్షలు ఖర్చుపెట్టారట!
- "మంత్రి మాటకే అతిగతి లేకుంటే మా సంగతి?" రాజమోహన్‌రెడ్డి
- ఎస్. సి., మహిళా కార్యక్రమాలమీద కె. వి. సుబ్బారెడ్డి ధ్వజం!
- "ఆరోపణలు స్పష్టంగా వుండాలి"- మండిపడిన కలెక్టరు!

22, 23 తేదీలలో జిల్లా ప్లానింగు బోర్డు సమావేశం జరిగింది. ఎప్పుడూ ఒక్కరోజు జరిగేది; ఇప్పుడు ఇద్దరు మంత్రుల అగ్రాసనాధిపత్యంలయినందు వల్ల కాబోలు సమావేశమూ రెండు రోజులకు విస్తరించింది!

ప్లానింగ్ బోర్డు అంటే దాదాపు అధికార్ల సమావేశం అనవచ్చు. అందులో ఎం. ఎల్. ఎ. లు, ఎం. పి. లు సభ్యులు. ఈసారి పదకొండు మంది

ఇద్దరు మంత్రులు-9 మంది సభ్యులు- జిల్లా ప్లానింగుబోర్డు సమావేశం

శాసనసభ్యుల్లో ముగ్గురు అబ్సెంటు- ఈదూరు రామకృష్ణారెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, సాయికృష్ణ యాచేంద్ర సమావేశానికి రాలేదు. ఎం. పి. లు ఎవరూ లేరు. పాల ఉత్పత్తి సంఘాల అధ్యక్షుడు శ్రీ ముప్పవరపు గోపాల కృష్ణయ్యచౌదరి -ఎక్స్ అఫీషియో సభ్యులేమో, అయినా హాజరైనాడు. అంటే ఇద్దరు మంత్రులు, తొమ్మిదిమంది సభ్యులతో సమావేశం రెండురోజులపాటు సుదీర్ఘంగా జరిగిందన్నమాట!

ఈసారి సమావేశములో రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డికి భలే కోపం వచ్చింది. ఆయనకేం, ఎవరికైనా రాదా మరి! 1984 తుఫానుకు తెగిపోయిన చెరువులు, ఏర్లు, కాల్వల కరకట్టలకు వాడు కష్టపడి 1 కోటి 72 లక్షలు మంజూరుచేయిస్తే రెండేళ్ళనుండి నలభై లక్షలు మాత్రం ఖర్చుపెట్టారట ఇంజనీర్లు. అవి కేంద్ర ప్రభుత్వ నిధులట. 1985 జులైనుండి వాయిదాలు తీసుకుంటూ వుంటే, కాలహరణం జరగడం తప్ప పనులు జరగలేదు. కానులు ఖర్చు కాలేదట. 1987 మార్చిలోగా ఖర్చు కాకుంటే ఆ నిధులు మురిగిపోతాయట. అందరూ ప్రభుత్వ ఖజానా అంతా పెట్టారుకు తినుకపోతున్నారంటూ నిందిస్తున్నా తాను అంతడబ్బు తెస్తే రెండేళ్ళకూడా ఇంజనీర్లు ఖర్చుపెట్టలేకపోతే శ్రీనివాసులురెడ్డిగారికేమి - ఎవరికైనా కోపంరాదూ? అదికూడా కాదు; ఆ పనులు, ఆ నిధులలో అధికభాగం గూడూరు ప్రాంతానికి సంబంధించినవి. ఆయన కోపానికి అదికూడా ఒక కారణం కావచ్చు!

నిధులు త్వరగా ఖర్చు కావడానికి మంత్రిగారు ఇంజనీర్లకు ఒక వుపాయం కూడా చెప్పారు. ఆ నిధులు తెగిపోయిన గండ్లు పూడ్చడానికి, మరమ్మత్తులు చేయడానికి అంటారట; పాతవాటికే ఖర్చు పెట్టాలంటారట; పాతేంది కొత్తేంది-కొత్త వాటికైనా ధైర్యంచేసి ఖర్చుపెట్టేయ్యండి అని మంత్రిగారు ఇంజనీర్లకు భరోసా ఇచ్చారట. ఏదైనా ప్రజల కోసమే కాబట్టి కొత్తదైనా మంచిపనులే కాబట్టి ఖర్చు చేసేయమన్నది మంత్రిగారి భావంగా వుంటుంది.

రెండేళ్ళనుండి జరగని పనులకు ఉద్యోగుల సమ్మెను సాకుగా చూపాలట



ఎస్. ఐ గారు, సమ్మెను దీనికి ముడిపెట్టకండి అన్నారు మంత్రి.

ఎప్పుడూ నవ్వుతూ, నెమ్మదిగా మాట్లాడుతూ, సౌమ్యంగా వుంటారు కలెక్టరు శ్రీ జన్నత్‌హుస్సేన్. ఈసమావేశంలో ఆయనకూ కోపంవచ్చింది. శాసనసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి బి. సి. కార్పోరేషను, మహిళా సంక్షేమశాఖల మీద ధ్వజంఎత్తారు. వాటి కార్యక్రమాలేమిటో, వాటి అధికారెవరో, వాటినిధులేమౌతున్నాయో తెలియకుంటలేదని, వాటి కార్యక్రమాలన్నీ బోగస్ అని, అధికార్లందరూ అవినీతిపరులని సుబ్బారెడ్డిగారు సుదీర్ఘంగానే వాయించి వదిలారు. తక్కిన ఎం. ఎల్. ఎ. లు, సుబ్బారెడ్డిగారి విమర్శలు కలెక్టరుగారికి కాస్త బాధ కల్గించినట్లున్నాయి. "మీ విమర్శలు అనౌదార్యవంతంగా (అన చారిటబుల్‌గా) వున్నాయి; మూకుమ్మడిగా ఆరోపణలు చేయడం భావ్యంకాదు; ఎక్కడైనా లోపాలుంటే, అవినీతి వుంటే స్పష్టంగా ఎత్తిచూపండి, చర్య తీసుకోకుంటే అప్పుడడగండి"! అన్నారు శ్రీ జన్నత్ హుసేన్. ఎస్. సి. కార్పోరేషను, మహిళా సంక్షేమశాఖమీద అంత జోరుగా పోయిన కె. వి. సుబ్బారెడ్డి మంత్రి శ్రీనివాసులురెడ్డిగారు ఇరిగేషన్ అధికార్లను మందలించడం బాగున్నదని ఒక ప్రియవచనంపలికారు! ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ రాజమోహన రెడ్డికి చిన్న నవ్వునవ్వడం తెలుసుగాని, పెద్దగా మాట్లాడలేదు. అటువంటి రాజమోహనరెడ్డి మంత్రి శ్రీనివాసులరెడ్డి అధికార్లకు ఉత్తరాలుమీద ఉత్తరాలు వ్రాసినా, వచ్చినప్పుడంతా చెప్తున్నా పనులు జరగక ప్లానింగు బోర్డు సమావేశంలో కోపపడడాన్ని ప్రస్తావించి "మంత్రివర్గంలో రెండవ స్థానంలోవున్న మీ ఉత్తరువులకే అతిగతి లేకుంటే, ఎమ్మెల్యేలమైన మామాట ఎంతవరకు వింటారో ఆలోచించండి!" అంటూ సమయానుకూలంగా మెత్తని చురక వేశారు.

సమావేశంలో మరికొన్ని సూచనలు, సమాచారాలు—

—కొరవ 8వ పేజీలో

మద్రాసులో హోటల్ నిర్వహణలో కని విని ఎరుగని విచిత్రం

1 క్యారియర్ మీల్స్‌కు 2 ప్లేట్లు చేపల పులుసు లేక 2 ప్లేట్లు ఎగ్ కుర్మా లేక 2 కప్పులు పెరుగు ఉచితం	రూ. 15-00

ఎవ్వరికీ సాధ్యంకాని ఈ విచిత్రాన్ని మీరు మద్రాసుకు వచ్చినప్పుడు తప్పకుండా మా హోటల్ నవయుగలో రుచిచూడవలసిందే!

చికెన్ ఫ్రై	6.00	బోన్‌లెస్ బటర్ చికెన్	12.00
మటన్ ఫ్రై	6.00	బోన్‌లెస్ డ్రై చికెన్	12.00
చికెన్ బిరియాని	11.00	జపనీస్ ఫయిల్	12.00
మటన్ బిరియాని	11.00	చిల్లిచికెన్	11.00
నవయుగ చికెన్	11.00	చికెన్ రోస్ట్	10.00
నవయుగ ప్రాన్	11.00	ఫిష్ ఫ్రై	5.00
నవయుగ ఫిష్	6.00	ఫిష్ కర్రీ	5.00

"మేము మా హోటల్ ను ఇంతబాగా నిర్వహిస్తున్నందుకు కారణం మా 22 సం॥ల అనుభవం మాత్రమే"

హోటల్ నవయుగ A. C.

న్యూ ఉడ్ లాండ్స్ ఎదురుగా

మైలాపూరు – మద్రాస్ 600004, ఫోన్ : 76164

నెల్లూరు గుచ్చెత్తుల్లో

విశ్లేషకుడు

జిల్లాపరిషత్తు జనరల్?

గత కొద్దికాలం నిస్తేజంగా వుండిన నెల్లూరు జిల్లా పరిషత్తు త్వరలో జనరల్ చేయబడుతుందని విశ్వసనీయవార్త.

ఇది అధికారవర్గాలే మన చెవిన ఊదమంపిన జవహరంటేను. ముఖ్యమంత్రి వద్ద ప్రస్తుతం తనకున్న తరతరాల వివిధ్యాన్ని మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి తన అగ్రజాని కోసమైనా జి.ప. జనరల్ చేయించి తీరవాలని గట్టిగా ప్రోత్సహించినా అది పొరపాటు కాలేదు. శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్‌లో ఆర్.టి.సి. ఛైర్మన్‌గానే ఉండి వున్న ప్పుడు, నెల్లూరు జి.ప. జనరల్‌గా రిజర్వుకాదు అని తేలక మునుపు తమకు మిత్రులుగా వుండిన శాసనసభ్యుల తరిశరులను సంప్రదించ కుండానే తన అన్న అభ్యర్థిత్వానికి ప్రచారం ప్రారంభించారు. అటువంటి శ్రీనివాసులురెడ్డి ఈసారి జనరల్ చేయించి, సోదరునికి అభ్యర్థిత్వం సంపాదించి పెట్టకుండా పోతారా అని మా ప్రశ్న. 'ఎల్లసిరి' ప్రేంటే సర్దుబాటు ఈ ఎన్ని కలవులు లేవు?

ఫిబ్రవరిలో ఎన్నికలు జరగడం ఖాయమైతే ఇక పరి వరిహేను రోజుల్లో వివరాలు బయటపడాలిగదా!

సమ్మె - అరెస్టులు

ఎన్జీవోల సమ్మె 23 రోజులకు చేరి దిగ్విజయంగా జరుగుతున్నది. 24 తేదీ కలెక్టరు ఆఫీసుముందు పికెటింగ్ జరిపిన 334 మంది ఎన్జీవోలను పోలీసులు అరెస్టు చేసారు. టౌన్ ప్రెసిడెంట్, శ్రీ ఎస్. చెన్నయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ కె మల్లారెడ్డి, జాయింట్ సెక్రటరీలు జి. రాఘవయ్య, టి మొహబ్బత్‌సింగ్, టౌన్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీ ఎస్. కె. భాస్కర్, సెక్రటరీ వి బాలసుందరం, ఎ.ఐ.టి.యు.సి జిల్లా సెక్రటరీ శ్రీ బి వి ఎలం రామరాజు, ఎం. రామచంద్రయ్య, సి.ఐ.టి.యు.కు చెందిన శ్రీనివాసులు, జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రెసిడెంట్ ఎం వెంకటయ్య, సి.ఐ.టి.యు జిల్లా ప్రెసిడెంట్ ఎగ్. కృష్ణయ్య అరెస్టయినవారిలో వున్నారు. వీరితోపాటు ఎనిమిది మంది మహిళలు కూడ అరెస్టయిన వారిలో వున్నారు. అరెస్టయిన వారిని సాయంత్రం జామీను మీద విడుదల చేశారట.

25 తేది అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎన్జీవో ప్రెసిడెంట్ శ్రీ ఆదిమూల స్వామి నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. చెన్నయ్యను కారణం చెప్పకుండా పోలీసులు అరెస్టు చేశారట. 26 తేది ఉదయం శ్రీ వి. బాలసుందరం, కె. మల్లారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 400 మంది ఎన్జీవోలు అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలనే నినాదాలతో ఊరేగింపు జరిపారు. తర్వాత వారిని పురనా విడుదలచేశారు.

కోవూరులో పికెటింగ్ జరిపిన 93 మంది పోలీసులు అరెస్టు చేశారట. తాలూకా ఎన్జీవో ప్రెసిడెంట్ సుబ్బారావు, సి.ఐ.టి.యు.కి చెందిన కె శ్రీనివాసులు అరెస్టయినవారిలో వున్నారు.

28 తేది కోటలో బి.డి.ఓ. ఆఫీసు ముందు పికెటింగ్ చేసిన 73 మంది ఎన్జీవోలను పోలీసులు అరెస్టు చేసారు. పోరాటసమితి ఛైర్మన్ శ్రీ సి.కృష్ణారెడ్డి, ఎం. నాగేంద్రకుమార్ అరెస్టయినవారిలో వున్నారు.

కావలిలో 28 తేది మండల కార్యాలయం వద్ద పికెటింగ్ జరిపిన 78 మంది ఎన్జీవోలను పోలీసులు అరెస్టు చేసారు. పోరాటసమితి ఛైర్మన్ శ్రీ డి వాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు, వెంకటేశ్వర్లు తదితరులు అరెస్టయినవారిలో వున్నారు.

30 తేది 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహిస్తామని, ముఖ్యమంత్రిని కలుసుకొంటామని జిల్లా ఎ.పి.ఎన్.జి.ఓ. అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. లక్ష్మయ్యనాయుడు చెప్పారు.

కోదండరాం మళ్ళీ బ్యాంకులమీద పడ్డాడు!

స్పిన్నింగ్‌మిల్ మాజీఛైర్మన్ టి. కె. కోదండరాం కేంద్ర మంత్రులు ఇతర పెద్దల పేర్లు ప్రయోగించి అప్పులకోసం నెల్లూరులో మళ్ళీ బ్యాంకులమీద ఒత్తిడి ప్రారంభించి, విఫలుడైనట్టుతెలుస్తున్నది.

ఈ పెద్దమనిషి ఈ సంవత్సరం మార్చిలో తన ఆహ్వానంపై రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ నెల్లూరు వస్తున్నాడని, ఆ సందర్భంలో నేతకనివారికి ఋణ ప్రదానం చేయిస్తాననిచెప్పి, దరఖాస్తుకు పందరూపాయలవంతున దాదాపు రెండు వేల మందివద్ద రుసుం వసూలుచేయడం, రాష్ట్రపతి- ప్రధానితో తనున్న ట్రిక్ ఫోటోలు చూపడం, ప్రభుత్వం అతన్ని అరెస్టుచేసి చీటింగ్ కేసు పెట్టడం జరిగింది. తన కారుకు జాతీయజండా కట్టుకొని తిరుగుతుంటే, కారును పట్టుకొని ఆ కేసుకూడా ఒకటి పెట్టినట్టు జ్ఞాపకం.

ఆ కోదండరాంగారు ఇప్పుడు తాను కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి జనార్ధన పూజారితో మాట్లాడానని, జాతీయ బ్యాంకుల ప్రాంతీయ మేనేజర్లతో సంప్రదించానని చెప్పి నెల్లూరులో ఎన్ని బ్యాంకులున్నాయో అన్నిటికి వందలకొలది దరఖాస్తులిప్పించి, నాలుగుశాతం వడ్డీకి అప్పులు మంజూరుచేయమని బ్యాంకు మేనేజర్లమీద ఒత్తిడి తెస్తున్నాడట కాని మేనేజర్లు జాగ్రత్తపడ్డారు; ఈయన గత చరిత్రను పైకివ్రాసి, అప్పులు నిరాకరించారట ఒక్క బ్యాంకు మేనేజరు మాత్రం పొరపాటు పడినట్టున్నారు.

ఈయన తాను ఛైర్మన్‌గా వున్న సంఘం పేరును ఎంత గంభీరంగా పెట్టుకున్నాడనుకున్నారు- Weavers Educational advancement. Vocational Economic Rehabilitation Society- అట!

ముఖ్యమంత్రిగా టి. కె. అంజయ్య నెల్లూరుకు దిగుమతి చేసిన వ్యక్తి ఈ కోదండరాం!

విత్తనం, ఎరువులు ఏవి?

ఎర్రిపడి ధరకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడానికి సమితికి రెండు లక్షల రూపాయలు వంతున కేటాయించారట; 15 తేది నుండి విత్తనాలుమాత్రం సమితి కేంద్రాల్లో పంపకం చేస్తున్నారట ఇది అధికారవార్త

కాని సమితి కేంద్రాల్లో విత్తనాలు పంపకం జరగుతున్నాయని ఎవరికి తెలుసు? గ్రామాలలో ఎవరు చెప్పారు? పూతకోసి పేదవాళ్ళందరూ కూము 100 మొదలు 120 రూపాయలవంతున కొని నార్లు పోసుకున్నారు. ఇక సమితి కేంద్రాల్లో వచ్చిన విత్తనాలు ఎవరికి అందుతున్నాయను కోవడం లేదు? ఏమిలేదు.

ఎరువులుగాని, వడ్లుగాని కుంపక మంత్రిత్వదూకంతి, పుణ్యం పుంటు ది!

గ్రామాధికార్లు

తొలగింపబడినవారికి ఆ మధ్య నిర్ణయామకారితా అర్హతైనటువంటి వారికి తిరిగా గ్రామ అసిస్టెంటు పుద్యోగాలివ్వాలని, ఈ కార్యక్రమాన్ని 1987 ఫిబ్రవరి ఆఖరులోగా పూర్తిచేయాలని హైకోర్టు తీర్పునిచ్చిందని; ఆ ప్పుడు తీసుకోలేకున్న 4800 మంది గా ఫ్రీ ఖాళీలతో ఖాళీఅయ్యే స్థానాలనుకూడా తొలగింపబడిన వారికే ఇవ్వాలని న్యాయమూర్తులు ఆదేశించారని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి దశరథరామిరెడ్డి తెలియచేస్తున్నారు.

మొత్తానికి దశరథరామిరెడ్డి తొలగింపబడిన గ్రామోద్యోగుల పక్షంగా నిర్విరామంగా పోరాడుతూ సత్ఫలితం పొందుతున్నారు.

వాయిదాలు

దుర్భిక్ష పరిస్థితుల పరిశీలనకు ఈరోజు (28 తేది) మనజిల్లాకు రావలసిన కేంద్రబృందం కార్యక్రమం రద్దయింది.

దొంగలుపడిన ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు ఇప్పుడు వారు వచ్చి చూసేది మాత్రం ఏముంది!

• • •

30 తేది జరుగవలసిన కలువాయి మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం కూడా వాయిదా పడింది.

మరణం

సూళ్ళూరుపేట తాలూకా కర్లపూడు వాసి, మాజీ శాసన సభ్యుడు శ్రీ మేర్లపాక మునుస్వామి 22 తేది మరణించారు.

మునుస్వామి విద్యావంతుడు; లా చదివారనుకుంటాము. 1955, 1962 లలో రెండుసార్లు గూడూరు నియోజక వర్గం నుండి రిజర్వుడు అభ్యర్థిగా ఎన్నికైనారు మంచివాడు.

గోదావరి ఎరువులు

కృష్ణపట్నం రేవునుండి గోదావరి ఎరువులనుగూడా దిగుమతి చేయించే ప్రయత్నంలో శ్రీ నాయుడు దశరథరామిరెడ్డి అనంత మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణ ప్రయత్నములను పిలుచుకొని వచ్చి 26 తే. రేవును చూపించారు. వారు చాల సంతృప్తిపడ్డారట. దిగుమతికి కేంద్రం అనుమతి రావలసివుంది.

గతసంవత్సరం ఎం. ఆర్. ఎఫ్ వారు మొత్తం 1 లక్ష 50 వేల టన్నుల యూరియా, డి. ఎ. పి. కృష్ణపట్నం రేవునుండి దిగుమతి చేశారు.

కృష్ణపట్నం రేవు అభివృద్ధికి ఈ సంవత్సరం పదిలక్షలు కేటాయింపబడింది. దాంతో రెండు జెట్టిలు, దిగుమతి తేసుకునే ప్రదేశాన్ని తారుచేయడం జరగవచ్చునంటారు.

అమెరికాకు...

కావలి పాపులర్ ఇర్ల్ సి. లక్ష్మీనరసారెడ్డి సతీసమేతంగా 11 తేది అమెరికాకు పోయాడట. ఆయన ఇద్దరు కుమార్తెలు అక్కడున్నారు.

నీటిమట్టం

ఈ వారంలో వర్షం లేదు; ఏటికి కొత్తగా నీళ్ళేమీ రాలేదు. ఈరోజు నీటి మట్టాలు-

కలిగిరి రిజర్వాయర్	21 . 0 అ
సర్వేపల్లి రిజర్వాయరు	9 . 5 అ
నెల్లూరు చెరువు	16 . 6 అ

బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషర్లను తగ్గించి శీఘ్రశక్తి, రక్తవృద్ధి, రారుపుష్టి బలమును కలిగించును. 200 గ్రా॥ సీసా రు. 20 లు. మావద్ద ఆయుర్వేద ఔషధములు లభించును. అన్ని మందులషాపులలో దొరకును.

జనార్దన ఆయుర్వేద ఫార్మసి
4/607 అస్మాకసాహెబ్ పేట, నెల్లూరు

శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానము

యాకవ వీధి, రంగనాయకులపేట, నెల్లూరు

టెండరు నోటీసు

శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానమునకు సంబంధించి ఈ దిగువ కనుపరచిన పనికి అనుభవము కల్గిన శిల్పి మరియు రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని వివరము	అందాజా విలువ	టెండరు ధరావత్తు	పూర్తికావలసిన పని కాలము	టెండరు ఖరీదు
1)	శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పునరుద్ధరణ	73500/-	1850/-	6 నెలలు	50/-

1) టెండరు పెట్టుటలు కొరకు దరఖాస్తులు 10-12-86 తేది వరకు స్వీకరించబడును.
2) టెండరు పెట్టుటలు 12-12-86, 13-12-86 తేదుల్లో ఇవ్వబడును
3) టెండర్లు స్వీకరించు తేది 16-12-86 సాయంత్రం 3 గం॥ వరకు
4) టెండర్లను 16-12-86 తేదిన సాయంత్రం 4-30 గం॥కు సహాయ కమీషనరు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ నెల్లూరు వారి ఆఫీసునందు తెరవబడును
5) టెండరు ధరావత్తును దేవస్థానము మేనేజింగ్ ట్రస్టీగారికి పైకము చెల్లించి పొందిన రసీదును టెండరుతో జతచేరవలెను.
6) అనుభవము తెలుపు సర్టిఫికెట్లను రిజిస్ట్రేషన్ నకలు కాపీని టెండరుతో జతపరచవలెను.
7) మీరు మేము తెలిపిన షరతులలో గాని ఏ విషయంలో గాని ఎటువంటి అనుమానములున్నను ముందుగాగాని టెండరుతోగాని నేరుగా కవరునందు పొందుపరచి తెలుపుకోవలెను.
8) ఏదైనా కారణము చూపకుండానే ఏ టెండరునుగాని లేదా టెండరు నందు కొంత భాగముగాని తొలగించుటకుగాని, అంగీకరించుటకుగాని దేవస్థానము వారికి పూర్తి హక్కు కలదు

వి. జయరామ్
మేనేజింగ్ ట్రస్టీ

చేపపిల్లలు అమ్మబడును

మేలురకము చేపపిల్లలు (1) రోహు 2) రాగండి మావద్ద దొరకును. కావలసినవారు ఈ క్రింది అడ్రసు వారిని సంప్రదించండి మీకు చేపపిల్లల పెంపకము గురించి తగు సలహాలు ఇవ్వబడును

పెనుబల్లి శ్రీనివాసులు
చేపల పెంపకము
పెనుబల్లి గ్రామం, బుచ్చిరెడ్డిపాలెం మండలం
నెల్లూరుజిల్లా-524 305

H & R జాన్సన్ గ్లేజ్డ్ టైల్స్, వీనస్ వాటర్ హీటర్స్, రాక్ ఫోర్ట్ ఆస్బెస్టాస్ సిమెంట్ పైప్స్, మెట్రో బాత్‌రూం ఫిట్టింగ్స్, ప్యారీ శానిటరీవేర్ సరసమయిన ధరలకు మావద్ద లభించును.

పొత్తూరు అయ్యన్నచెట్టి & కంపెని

15/1 N.S.C. బోస్ రోడ్, నెల్లూరు-1.
ఫోన్ : 3158

చెవిటివారికి శుభవార్త

అన్ని వినికిడి సాధనములు, కార్డ్స్, బ్యాటరీలు, వైర్లు ఇప్పుడు నెల్లూరులోకూడా లభించుచున్నవి. అన్నిరకాల వినికిడి సాధనములు మా డీలర్‌వద్ద సర్వీస్ చేయించుకోవండి.

ఎస్. నాగేశ్వరరావు, 16/1193, ద్వారక, డా॥ జగమోహనరావు చిన్నపిల్లల ఆస్పత్రి ఎదురు పొగతోట, (కస్తూరిదేవినగర్), నెల్లూరు.

EAR AIDS 4, North Usman Road
Kodambakkam Over Bridge Junction,
T. Nagar, Madras-17 Phone : 440361

గిరిజనుల శ్రేయస్సుకు అంకితమైన రాఘవయ్య

—వర్ధంతి సభలో నివాళి.

[illegible] జిల్లా ఆదిమ జాతి సేవక సంఘం ఆధ్వర్యంలో తర్వ రా ఘవయ్య వెన్నెలకంటి రాఘవయ్య 6వ వర్ధంతి సభ 24 తేదీ కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగింది. సభకు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ నల్లపురెడ్డి శ్రీ రాములురెడ్డి జ్యోతిని వెలిగించి, రాఘవయ్యగారి చిత్రపటానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు.

రెవిన్యూ మంత్రి మాట్లాడుతూ ఒక్క రూపాయికూడ ఆశించకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన వ్యక్తి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య. ఆయన గొప్ప సంఘ సంస్కర్త. గిరిజన సంక్షేమానికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. జిల్లాకేకాదు రాష్ట్రానికే ఆయన తలమానికం. 1952 లో ఆయన లోక్‌సభకు పోటీ చేసారు నా మొట్టమొదటి ఓటును ఆయనకే వేశాను. కాని, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి చేతిలో వెయ్యిచిల్లర ఓట్ల తేడాతో ఓడిపోయారు 1967 లో కావలి అసెంబ్లీ స్థానానికి టికెట్టిచ్చి, నెల్లూరుకు మార్చారు. కాంగ్రెసువారు ఆయన్ను చిత్రహింసలపెట్టి, ఎన్నికల్లో ఓడగొట్టారు ఆ రోజుల్లో 'గాలులు' లేవు. వ్యక్తిగత ఆకర్షణచేత, గుత్తాధిపతుల వంటి ఎన్నికల్లో గెలిచేవారు. 1967 తర్వాత ఆయన ఎన్నికల్లో నిలబడలేదు. ఆయన తన జీవితాన్ని ఆదిమజాతుల సేవకే అర్పణంచేసారు. ఈనాడు గిరిజనులు సంఘంలో గౌరవంగా బ్రతుకగల్గుతున్నారంటే ఆయన పుణ్యమే. 8 వేల ఇళ్ళు గిరిజనులకు కట్టించాము. 3 ట్రైబల్ హాస్టళ్లు జిల్లాకు మంజూరయ్యాయి. గిరిజనుల అభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోంది అన్నారు శ్రీ నల్లపురెడ్డి శ్రీరాములురెడ్డి.



శ్రీ వావిలాల మాట్లాడుతూ వెన్నెలకంటి రాఘవయ్య ఆదిమజాతుల సేవకే తన జీవితాన్ని అంకితంచేసిన మహా వ్యక్తి ఆయన వారికుటుంబాలకు ప్రత్యక్షంగా ఎంతో సేవచేశారు అన్నారు. గిరిజనులకిచ్చిన భూములు, ఇళ్ళు పెద్దవాళ్లు కాజేస్తున్నారని, వాటిని నిరోధించాలని, గిరిజనులు త్రాగుడు మానాలని, ఎంగిలి మెతుకులకోసం ఎవరూ ఆశపడకూడదని, పైరవీకారుల విషయంలో జాగ్రత్తగామెలగమని, ప్రభుత్వం ఇచ్చిన భూములను పదిమందికల్పిచేస్తే ప్రభుత్వ సహాయంకూడ అందుతుందని, ఆదిమజాతి కళలను పోషించమని, మీకంటూ ఓ వ్యక్తిత్వం ఏర్పరచుకోండి అని ఆయన ఆదిమజాతుల వారికి ఉద్బోధించారు.

శ్రీ వి. జనంకరామయ్య మాట్లాడుతూ రాఘవయ్యగారు ధన్యజీవి ఆయన చేసిన త్యాగం వృథాకాలేదు. ఎన్ని అటంకాలు వచ్చినా జంకకుండా పోరాడి ఆదిమజాతులకోసం కొన్ని హక్కులు, సౌకర్యాలు కల్పించారు. ఆశయసిద్ధికోసం కొనవరకూ పోరాడారు. ఆయన్ను మరచిపోకుండా సభలు ఏర్పాటుచేయడం గొప్పవిషయం అన్నారు.

తర్వాత సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పాలకర్తి వీరయ్య అధ్యక్షత వహించారు. మాజీ జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, డి. పి. ఆర్. ఓ. శ్రీ వై. వి. రత్నం, శ్రీ దేవిరెడ్డి కోదండరామురెడ్డి, సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పులుగు జాలయ్య తదితరులు మాట్లాడారు. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ మోపూరు రమణయ్య స్వాగత, వందనాలు చెప్పారు.

హైదరాబాదు

(మొదటి పేజీ తరువాయి)

వంటి కొన్ని జిల్లాలలో పరిమిత ప్రాంతాలలో కొంత బలంవుంది. మండల ఎన్నికలలో ఒక్కగ్రామం ఎటువైపు మొగ్గినా ఫలితం తారుమారు అవుతుంది. అందువల్ల కమ్యూనిస్టుపార్టీల నిర్ణయానికి మండల ఎన్నికలలో ప్రాధాన్యం ఏర్పడుతున్నది. సి. పి. ఐ. తో సఖ్యత సాధ్యంకాదని తెలిసమరునాడే సి.పి.ఎం నాయకులు తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడిని కలుసుకొనిమాట్లాడారు. నిజానికి తెలుగుదేశం నాయకులతో ఇదివరకే మండల ఎన్నికలలో సీట్ల సర్దుబాటుపై సి పి ఎం నాయకులు ప్రాథమికస్థాయి చర్చలు జరిపారు. తెలుగుదేశం, సి. పి. ఎం. పొత్తు మండల ఎన్నికలలో ఖాయమే!

ఇక కమ్యూనిస్టుపార్టీ ఎవరితో కలుస్తుందనేదే ప్రశ్న! ఆ పార్టీలో కొందరు స్థానికంగా కాంగ్రెసుతో సర్దుబాట్లకు వెనుకాడకూడదన్న ధోరణిలో వున్నారు. మార్క్సిస్టుపార్టీ తెలుగుదేశంతో పొత్తు పెట్టుకుని బలపడుతుంటే తాము ఒంటరిగా మిగిలిపోయి ప్రజల దృష్టినుంచి మరుగుకావడం ఎందుకన్న ప్రశ్న సి. పి. ఐ నాయకులలో కొందరు వేస్తున్నారు సి పి. ఐ శాసనసభ పక్షం నాయకుడు ఇటీవల ఈ విషయమై బాహాటంగానే చెప్పడం, కాంగ్రెసుతో పొత్తుకు కాదనలేమని ఆయన అనడం, సి. పి. ఐ. నాయకుల అభ్యంతరంతో ఆయన మళ్ళీ దానిపై వివరణ ఇవ్వడంకూడ జరిగింది. బాహాటంగా కాంగ్రెసుతో కలసి పోటీ చేయడం జాతీయ రాజకీయాల కారణంగా సి. పి ఐ.కి కష్టం అవుతుందికాని స్థానికంగా సర్దుబాట్లుమాత్రం కాదనడానికి వీలులేదు. ఇండిపెండెంట్లు పేరుతో అయినా కాంగ్రెసు, కమ్యూనిస్టు సఖ్యత తథ్యమని అనిపిస్తుంది.

భారతీయ జనతాపార్టీ ఒంటరిగానే ఎన్నికలలో పోటీ చేయాలని ఇదివరకే నిర్ణయించుకుంది. అప్పుడేకాదు, 1990 వరకు తన తంతా ఇదేనని బి. జె. పి. ఇదివరకే తీర్మానం చేసింది. కాంగ్రెసు తెలుగుదేశం పార్టీలకు ప్రత్యామ్నాయంగా మూడవ పక్షంగా అవతరించాలని ఆ పార్టీ ప్రయత్నిస్తున్నది. బి.జె.పి. జాతీయస్థాయిలోనేకాక కేరళవంటి కొన్ని రాష్ట్రాలలోకూడా గతంలో ఇటువంటి ప్రయోగాలే చేసింది. బి.జె.పి. నాయకులయితే చాలా కష్టపడుతున్నారు. పర్యటనలు చేస్తున్నారు. ప్రకటనలు గుప్పిస్తున్నారు. తొలిభాగంలో కాంగ్రెసును, మలిభాగంలో మరింత ఘాటుగా తెలుగుదేశాన్ని విమర్శిస్తూ వారు ఉపన్యాసాలు చేస్తున్నారు పట్టణప్రాంతపు పార్టీ అన్న పేరును పోగొట్టుకోవడానికి వెంకయ్యనాయుడు ఒకవైపు దక్షిణాదిన మరొకవైపు రాష్ట్రాన్ని చుట్టి వస్తున్నారు బి జె పి కనీసం 600 మండలాలలో అయినా పోటీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నది [illegible] ఎక్కువభాగం మండలాల్లో బహుముఖ పోటీలు జరగడానికి దోహదం చేస్తున్నది.

ఇక మిగిలింది జనతాపార్టీ. ఆ పార్టీ బలం ఏమీ లేదు కాబట్టి, జనతా, సి. పి. ఐ. తో కలిసి పోటీ చేస్తుందని భావించవచ్చు. కనీసం నాలుగు రాజకీయ శక్తులుగా మండల ఎన్నికలలో ఆయాపార్టీలు పోటీకి సిద్ధపడుతున్నాయి. పార్టీలుగాక స్థానిక ఎన్నికలలో, ముఖ్యంగా మండల ఎన్నికలలో పోటీకిదిగే ఇండిపెండెంట్ల సంఖ్య ఈసారి అపారంగా వుండబోతున్నది మండలం అంటే చిన్న ప్రాంతానికి పరిమితమైనదిగనుక ఒకమాదిరి మోతుబరికూడ ఆయా ప్రాంతాలలో తమకు వున్న పలుకుబడినిబట్టిఎన్నికలగోదాలోకి దిగవచ్చు. పార్టీ టిక్కెట్టురాని తిరుగుబాటు దారులకుకూడ కొదవవుండదు. అటువంటి ఎన్నికల సమరంలో తెలుగుదేశం పార్టీ ఏవిధంగా నెగ్గుకురాగలదనే ప్రశ్న పలువురినివేధిస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెసు బలం తగ్గిందని చెప్పడానికి దాఖలాలులేవు 1983 ఎన్నికలలో, ఆ తర్వాత 1985 ఎన్నికలలోకూడ కాంగ్రెసు బలం పెద్దగా క్షీణించింది లేదు. రెండుపార్టీలమధ్య ఓట్లవ్యత్యాసం కొద్దింతలలోనే! 1983 లో ఒంటరిగా ఎన్నికలలో పోటీచేసి 202 స్థానాలు గెలుచుకున్న తెలుగుదేశంపార్టీ 1985 లో కాంగ్రెసేతర ప్రతిపక్షాలతో కలిసి పోటీచేసి అవేస్థానాలను తిరిగి గెలుచుకుంది. అంటే 1983 నాటికి 1985 నాటికి తెలుగుదేశం బలం ఒకటిగా లేదన్నమాట. అటువంటి పరిస్థితులలో అటు కాంగ్రెసుకు, ఇటు సి. పి. ఐ. ఫ్రంట్ కు వ్యతిరేకంగా మార్క్సిస్టులతో కలిసి ఎన్ని సీట్లను గెలుచుకోగలదనే ప్రశ్న తలయెత్తుతున్నది. తన పేరుచెప్పుకొని కాకుండా స్వతంత్రంగా గెలిచే మండల అధ్యక్షులు తన చెప్పుచేతలలో వుండరనే ఉద్దేశంతోనే, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు మండల ఎన్నికలలో పార్టీగుర్తును ప్రవేశపెట్టారు. తన పేరుచెప్పుకుని తన ఎన్నికల గుర్తుపై తానుఇచ్చే టిక్కెట్లపై గెలిస్తేనే తనకు విధేయంగా వుంటారని ఆయన నమ్మకం. అలాకాకుండా సొంత బలంతో గెలిచినవారు తనకు అవసరంలేదన్నదే ఆయనదృష్టి [illegible] ప్రాంతాల ఎన్నికలు కాబట్టి సి పి ఐ తోపాటు మార్క్సిస్టుపార్టీ [illegible] 750 మండలాలకు దగ్గరగా వస్తాయని తెలుగుదేశం నాయకుల అంచనా [illegible] ఎన్నికలలో ఒక విశేషం ఏమిటంటే కాంగ్రెస్‌తోపాటు మార్క్సిస్టేతర కమ్యూనిస్టులకు కూడా తెలుగుదేశం ప్రధాన ప్రత్యర్థి. కాంగ్రెస్ కంటికూడా తెలుగుదేశం అధ్యక్షుని మన్న [illegible] ఆగ్రహంతోవున్న మాజీ మిత్రపక్షం తోడైతే శ్రీ రామారావు ఎంతవరకు తట్టుకోగలరనేదానికి ఈ ఎన్నికలు ఒక పరీక్ష! ★


తగులబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

గడ్డి వేస్తే భగ్గుమంటున్నదట. దాని పర్యవసానమే మొన్న కొండాపురంలో జరిగిన లంకాదహనం! జిల్లాకు పరిశీలకులుగా వచ్చిన శ్రీ తుమ్మల చౌదరి, రతనబాబు, షేక్ గౌస్, నారాయణయ్య, డాక్టర్ ప్రభాకరనాయుడుగార్లతో కలసి ఆ మండలంలోని పార్టీపరిస్థితిని పరిశీలించడానికి కొండాపురం పోయారట. కొండాపురం తెలుగుదేశం అధ్యక్షుడు రామానాయుడు వర్గీయులట. పరిశీలకుల సమావేశం ఏర్పాట్లు, స్వాగత అలంకరణలు ఆయన చేశారట ఆయన వ్యతిరేక వర్గంవారు పరిశీలకులను వేరే చోట తాము ఏర్పాటు చేసిన ఫలహారవిందుకు రావలసిందిగా పట్టుపట్టారట, వారు తిరస్కరించారట. అంతే; రెచ్చిపోయిన ఆ వర్గీయులు పై విధంగా గందరగోళం చేసివేశారట. కొండకనాయుడు జిందాబాద్, యానాదిరెడ్డి జిందాబాద్ అని నినాదాలిచ్చారట. ఇది అప్పటికప్పుడు క్షణికోద్రేకంతో జరిగినట్లుంది; ఒకరి ప్రోత్సాహంతో, ముందు పథకంతో జరిగిందా కనపడంలేదు. ఆ సమయంలో కొందరు నాయకులు కావలి కోటూరు లేరట; హైదరాబాదుకు పోయివుండినారన్నారు.

ప్రతి మండలంలో పరిస్థితి ఈ విధంగానే వున్నట్టుంది. అధికారంకోసం ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం; దానిలో చేరిన వారందరూ అధికార ఆరాధకులైన అవకాశవాదులు మధ్యలో వచ్చింది; మధ్యలోనే పోతోంది, మండల ఎన్నికలే పతనానికి నాంది కావచ్చు! ★

• అశ్రుతర్పణం •



జననం: 22-7-1957 మరణం: 22-11-86

మా చిరంజీవి

శివకుమార్

22-11-86 తేదీ స్వర్గస్తుడై దైవసాన్నిధ్యము చెందినాడు.

కాని నీవు మా మనస్సులలో ఎన్నటికీ చిరంజీవివే.

అశ్రుతప్త హృదయంతో,

తండ్రి ఎం.వి. నారాయణరెడ్డి

సోదరుడు డా॥ ఎం. సాయికుమార్ రెడ్డి

కుటుంబ సభ్యులు

శ్రీ సాయి ఇంటర్నేషనల్ ట్రావెల్స్

హోటల్ అజంత

ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్ : **6350** పిపి

పాస్‌పోర్టులు, సింగపూర్, యూరప్ టూర్లు, ఇండియన్ ఎయిర్ లైన్స్ టిక్కెట్లు తదితర వివరములకు మాతో సంప్రదించండి.

PROMPTNESS IS OUR MOTTO

నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్

ఆరబండోనగర్ (ఫోన్ 3270) నెల్లూరు

ఈ క్రింద వివరించిన లారీలు 4-12-1986 తేదిన మా ఆఫీసునద్ద సాయంత్రం 5 గంటలకు బహిరంగ వేలము ద్వారాగాని సంప్రదింపుల ద్వారాగాని విక్రయించబడును. వివరములు మా ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1)	APG 3869	FARGO LORRY	1962
2)	ATK 5953	TATA L. P. LORRY	1973
3)	APA 7914	FARGO LORRY	1967
4)	APK 5686	FARGO LORRY	1962
5)	APK 4921	FARGO LORRY	1961
6)	APN 6946	Krishi Power Tiller	1983
7)	APA 8770	Standard 20-VAN	1967

అభిమాన సంఘాల ఆర్భాటంతో భ్రమిసిపోతున్న నిర్మాతలు!

సినిమా విడుదలైనరోజున థియేటర్లలో అల్లరిచేయడం, తమ అభిమాన హీరో నటించిన చిత్రం వసూళ్ళ తగ్గినా ఆ చిత్రాన్ని తీసివేయకూడదని ఒత్తిడి చేయడం, ఇంకో హీరో చిత్రం ప్రదర్శింపబడుతున్నప్పుడు నానా అల్లరిచేసి, సీట్లను బ్లేడ్లతో కోసివేయడం లాంటి అభిమానుల ఆగడాలను అరికట్టడానికి ఇటీవల విజయవాడలోని ఎగ్జిబిటర్స్ సంఘం అధ్యక్షుడు కఠిన చర్యలు తీసుకోవలసివస్తుందని చెప్పారు. చిత్రంలో సత్తావుంటే దానంతట అదే బాగా ఆడుతుంది. కాని, తమ అభిమాన హీరో నటించిన చెత్తచిత్రాన్ని కూడా మూర్రోజులు ఆడించాలని అభిమానులు తొందరచేయడం సబబుకాదు. తమ అభిమాన హీరోకే అలాంటి చెత్తచిత్రాలలో నటించకూడదని ఉత్తరాలు రాయాలి లేక ఏదోవిధంగా తెలియచేయాలి. అప్పటికీ ఆ హీరో అలాంటి

మా మద్రాసు
సినీ ప్రతినిధి

చెత్తచిత్రాలలో నటిస్తూవస్తే, ఆ చిత్రాన్ని చూడకుండా తమనిరసనను వ్యక్తంచేస్తే, అప్పుడాహీరో తన తప్పును గుర్తిస్తాడు. అంతేగాని, థియేటర్లో ఇతర ప్రేక్షకులకు ఇబ్బంది కల్గించేరీతిలో ప్రవర్తించడం సమంజసం కాదు. ఇటీవల ఒక సుప్రసిద్ధ నిర్మాత అన్నట్లు ఒక్కోసారి పరమఛండాలంగా వున్న చిత్రాల తయారవడానికి ఈ అభిమానులుకూడా ఒకవిధంగా కారకులే. వీళ్ళను నమ్మి కొందరు నిర్మాతలు చెత్తచిత్రాలను హడావిడిగా రీళ్ళు చుట్టేస్తున్నారు బలవంతంగా ఎక్కువ రోజులు ఆడిస్తారని, అందుకే, ఈ అభిమానులకూ ఒక బాధ్యత వుంది. కొన్ని నీతినియమాలు వుండాలి. అప్పుడే చక్కని చిత్రాల నిర్మాణానికి మార్గం ఏర్పడుతుంది.

నెల్లూరీయుల "హెచ్చరిక" నవంబర్ 27న విడుదల

భానుచందర్, శోభన, కోట శ్రీనివాసరావు, నాగేష్, వేలు, అనూరాధ, శ్రీలక్ష్మి, కల్పనారాయ్, బేబీశాలిని నటించిన శ్రీ సత్య శ్రీనివాసా మూవీస్ "హెచ్చరిక" చిత్రం నవంబర్ 27న విడుదలవుతుంది. మాటలు: గణేష్‌పాత్రో, పాటలు: ఆత్రేయ. సంగీతం: శివాజీరాజా, కెమెరా దివాకర్‌బాబు, కళ: కొండయ్య, నృత్యం ప్రకాష్ సురేఖ, ఫైట్స్: కె. రామగోపాలరెడ్డి, ఎడిటర్: హర్షవర్ధనబాబు, నిర్మాతలు: ఎస్. ఓబుల్‌రెడ్డి, వి కోటారెడ్డి, సమర్పణ: పి. ఎల్. నరసారెడ్డి, కథ, చిత్రానువాదం, దర్శకత్వం: సత్యారెడ్డి.

అక్టోబర్‌లో 22 చిత్రాలు ప్రారంభమయ్యాయి

"చిలిపి తంతటులు, కళ్యాణ తాంబూలం, నమ్మినబంటు, అల్లుడికోసం, దేవదాసు ప్రాతఃస్మరణ చిత్రం, ప్రెసిడెంటుగారబ్బాయి, తిరగబడ్డ తెలుగుబిడ్డ, లాయర్ భారతీదేవి, దంపతులారా వర్ధిల్లండి, కాబోయే అల్లుడు, ధర్మపత్ని, దయామయుడు, ఆప్తులు - ఆంతస్తులు, భారతంలో అభిమన్యుడు, చిన్ని కృష్ణుడు, రాక్షససంహారం, కార్తీక పౌర్ణమి, త్రిమూర్తులు ప్రణయసామ్రాట్, వెన్నెల్లో ఆడపిల్ల, కథ అడ్డం తిరిగింది, ఆకాశ ఉనుమాలు" మొత్తం 22 చిత్రాలు ఒక్క అక్టోబర్ నెలలోనే ప్రారంభమయ్యాయి అంతేకాదు; అక్టోబర్‌లో విడుదలైన చిత్రాల సంఖ్య 13. ఇది కూడా రికార్డే, ఒక చిత్రం ఫ్లాప్ అయితే, రెండు కొత్త చిత్రాలకు ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి, ఆంధ్రరాష్ట్రంలోని నల్లధనమంతా చిత్రనిర్మాణంలో మునిగిపోతున్నది. తారలు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు గల్లాపెట్టెలు నింపుకొనేవారు నింపుకొంటున్నారు. చిత్రనిర్మాణం సగంలో ఆగిపోయి చేతులెత్తేసిన నిర్మాతలూ ఉన్నారు మొత్తంమీద తెలుగుచిత్ర పరిశ్రమ వేలంవెర్రిలా తయారైపోయింది. ఈ ఏడు జనవరినుంచి అక్టోబరు నెలాఖరువరకు 98 చిత్రాలు విడుదలయ్యాయి, నవంబర్‌లో కూడా విడుదలైన చిత్రాల సంఖ్య ఎక్కువే. ఇక డిసెంబర్‌లో ఇంకా ఎన్నో చిత్రాలు విడుదల కానున్నాయి, పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు ఈ విపరీతానికి పర్యవసానమేమిటో ముందు ముందు తెలుస్తుంది.

రేఖ ఇంట్లో చోరీచేసిన పుంగనూరువాసి

పుష్పవల్లి కూతురు రేఖ నేడు హిందీలో అగ్రశ్రేణి తార అన్నవిషయం అందరికీ తెలిసిందే, ఓ వంక లక్షలకు లక్షలు నల్లధనం సంపాదించింది. ఆదాయపు పన్ను శాఖ వారి దృష్టిలో పడి, అనేక ఇబ్బందులలో ఉండగా మరోవంక బొంబాయిలోని ఆమె భవనంలో మూడుసార్లు దొంగతనం జరిగి నగదు, నగలు ఎంతో పోయాయి. చివరికి ఆ దొంగ తిరుపతి దగ్గరున్న పుంగనూరులో పట్టుబడ్డాడు. అతని పేరు మునిరాజ్. బొంబాయిలో రేఖ ఇంటి దగ్గర ఒక పెద్ద హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తుండేవాడు. ఒకరోజు ఉద్యోగం కావాలని రేఖను అడిగితే, కసురుకోవడమేకాక, కాలికున్న చెప్పుతీసి అతనిమీద విసిరిందట. దాంతో అతగాడు కక్షపూని రేఖ ఇంట్లో చోరీ చేశాడు. ఆ నగలను బెంగుళూరులో విక్రయించి, పుంగనూరుకు చేరుకున్నాడు. అక్కడ దర్జాగా షోకేలాలా తిరగడంచూసి పోలీసులకు అనుమానం కల్గింది. అతన్ని పట్టుకుని విచారించగా బండారమంతా బయటపడింది, చేసిన నేరాలన్నీ ఒప్పేసుకున్నాడు. అతన్ని పోలీసులు బొంబాయికూడా తీసుకెళ్ళి విచారణ జరపనున్నారట.

"కార్తీక పౌర్ణమి" కి కోదండరామిరెడ్డి డైరెక్షన్

ఎన్నో చిత్రాలు హిట్స్ అయినా నెల్లూరీయుడు ఎ. కోదండరామిరెడ్డి, నిగర్వి, నిరాడంబరజీవి, నిండుకుండ. కీర్తి, కనకం ఆయనలో ఏ మార్పూ తీసుకురాలేదు. ఆయన్ని డైరెక్టర్‌గా బుక్‌చేసుకుంటే, చిత్రానికి ఇట్టే బిజినెస్ అయిపోతుంది. పైగా చాలా శ్రద్ధగా పనిచేస్తాడు. అందుకే ఆయన చిత్రాలు అపజయాన్ని ఎరుగవు. ఈయన డైరెక్షన్‌లో డి. శివప్రసాద్‌రెడ్డి "కార్తీకపౌర్ణమి" అనే చిత్రాన్ని శ్రీ కామాక్షీ కమర్షియల్స్ బానర్‌లో తీస్తున్నారు. ఇందులో శోభన్‌బాబు హీరో, రాధిక, భానుప్రియలు హీరోయిన్లు. సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, మమత, వీరభద్రరావులుకూడా నటిస్తున్నారు. పరుచూరి బ్రదర్స్ తమ ప్రసిద్ధిపొందిన నవల "నల్లపూసలు" ను తెరకు అనువదించారు. వాళ్ళే మాటలు, పాటలుకూడా రాశారు. పాటలు: వేటూరి, సంగీతం: చక్రవర్తి. నెల్లూరీయుడు సుధాకరరెడ్డి కెమెరామెన్, జనవరికి షూటింగ్ పూర్తయిపోతుంది. ✱

విభిన్నమైన కథ నూతన నటీనటులతో చేసిన మరో ప్రయోగం

'ఈ ప్రశ్నకు బదులేది?'

వినూత్న ప్రయోగాలు చేయడంలో విశిష్టతపొందిన సంస్థ, విభిన్నమైన కథను ఎన్నుకొని, ఎక్కువమంది నూతన నటీనటులతో చేసిన మరో ప్రయోగం విజయవంతమైందా లేదా అనేది వేరే ప్రశ్న: అందులోని సందేశం ఆదర్శవంతమైనదా అన్న అనుమానం ఒకప్రక్క, ఆ ఆదర్శం అనుసరణీయమా అన్న సందేహం మరోప్రక్క, ప్రేక్షకుల్ని అయోమయంలో పడవేస్తాయి. ఆదిత్య కథకుడిగా, దర్శకుడిగా, వెలువరించిన "ఈ ప్రశ్నకు బదులేది" చిత్రం, సందిగ్ధ భావాల్ని సంధానిస్తూ, చక్కగా ఆలోచించగలిగే ప్రేక్షకుడి ఆలోచనలకు అంతరాయ హేతువుగా నిలుస్తుంది.

ఉన్నత కుటుంబానికి చెందిన డాక్టర్ నీలిమ దారుణంగా చెరచబడుతుంది. ఈ విషయంతెలిస్తే భర్త శ్రీనాథ్ ఏమంటాడో అనే అనుమానంతో, ఆసంఘటనదాచిపెట్టి అపవిత్రురాలైన తాను సాంసారిక జీవితానికి పనికిరానని ఆలోచిస్తుంది, శ్రీనాథ్‌కు తమ కుటుంబ స్నేహితురాలు జ్యోతితో పెళ్ళి జరిపిస్తుంది, ఇది నీలిమ చేసిన త్యాగమో, లేక ఆమె స్వార్థమో మరి? అలాసాగే ఆమెజీవితంలో అడుగడుగునా శ్రీనాథ్‌ను భయపెట్టి న్యాయాన్ని కొనాలనుకోవడంతో, డాక్టర్ నీలిమ ముగ్గురు వ్యక్తుల్ని మూడువిధాలుగా హతమారుస్తుంది. ఇదంతా తెల్సిన శ్రీనాథ్ న్యాయమూర్తిపదవికిరాజీనామాచేసి నీలిమను కాపాడటానికి ఆమెతరఫున వకీలుగా వాదిస్తాడు. అదో పెద్ద ప్రహసనం అనిపిస్తుంది. ఆమెకు తన మద్దతు ప్రకటించడానికి, ఆమె ప్రాణం కాపాడడానికి, న్యాయమూర్తి పదవినే తృణప్రాయంగా ఎంచి, రాజీనామా చేయడం తెలుగుసినిమాకే చెల్లుబాటవుతుంది! ఐతే ఆమెను ఎవ్వరూ ఉరికంబాన్నుంచి రక్షించలేకపోతారు. ఇదికథ.

సమీక్ష
సి. నారాయణరావు

ఇక్కడ సినిమాపేరుకు, ఇతివృత్తానికి సమన్వయంకుదిరింది. వైవిధ్యంగా పేరుపెట్టాలనే తపన తప్ప, చిత్రానికి ఆ పేరు సరిపోతుందా లేదా అని ఆలోచించినట్లులేదు.


ఒక్కమాటలో చెప్పాలంటే ఈ చిత్రం సమాజానికి సందేశం ఇవ్వలేకపోయింది. ఆదర్శాన్ని చాటలేకపోయింది; చివరలో ఏర్పరచిన కోర్టు సన్నివేశాలు సహజంగా లేవు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీనామా చేసిన విషయమే జడ్జిగారికి తెలియకపోవడం పెద్ద తమాషా! మధ్యలో కాని స్టేబుల్, ఎస్ ఐ లు సృష్టించిన హాస్యం అపహాస్యమే అయింది!

నీలిమ, శ్రీనాథ్‌కు జ్యోతితో రెండవ పెళ్ళి చేయాలని ఒప్పించే సమయంలో, ఆటోరిక్షా డ్రైవరు రెండవ అమ్మాయిని చేసుకున్నట్లు చెప్పించి ఒప్పించాలను

కొరవ 9వ పేజీలో



ఎవరి సంకెళ్లలో ఎవరు?
'సంకెళ్లు' చిత్రంలో రాజా, రమ్య





మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్లు, వగైరాలను మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్స్‌నందు
విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడినప్పటికీ, జనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.
ఆటో జెరాక్స్
రాధాథియేటరు ఎదురు-నెల్లూరు
గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649

మీ అందరి సహకారంతో
మీ అందరి సేవలో
అనంతంగా 21 ఏళ్ళు గడిపి
వసంతైన 22వ సంవత్సరంతో
అడుగిడుతున్న శుభసమయంలో
శ్రేయోభిలాషులకు, అభిమానులకు
ఖాతాదారులకు, మిత్రులకు
హృదయపూర్వక నమస్సుమాంజలులు
అర్పిస్తూ
నిరతం మీ ఆదరాభిమానులను
ఆకాంక్షిస్తూ



ప్రొ: లయణా సోమిసెట్టి
సుబ్రహ్మణ్యం
సుధాకర్ మెడికల్స్
ట్రంక్ రోడ్-నెల్లూరు
ఫోన్: 6565

కళామందిర్ (రిజిష్టర్డు)

కళామందిర్ ఆధ్వర్యంలో శ్రీ షిర్డి సాయిబాబా మందిరం గాంధీనగర్, నెల్లూర నందు, నెల్లూరు మండల హరికథాగాన, వాద్య కళాపరిషత్ 30మంది పేరుగడించిన కళాకారులతో 1-1-87 నుండి 11-1-87 (11 రోజులు): మహాభారత యజ్ఞము హరికథాగానములు నిర్వహించబడును. ఎల్లరు విచ్చేయ ప్రార్థన.

కళామందిర్ ఫౌండర్,
టి. దాశరథి,
సరస్వతీసమాజం, మూలాపేట, నెల్లూరు

జాతకములు-ముహూర్తములు
జాతకములు వ్రాయుట, చెప్పుట, దాని ముహూర్తములు, శంకుస్థాపన గృహప్రవేశము ముహూర్తములు పెట్టబడును.
మత్స్య యంత్రములు
వాస్తు పరిశీలించుటకు వాస్తుదోషం గలఇండ్లకు, కట్టి 30 సంవత్సరాలపైగా అయిన ఇండ్లకు మత్స్య యంత్రములు వేయించుకొనిన దోష నివృత్తి అగును. వివరములకు:
సపతి (శిల్పి - సిద్ధాంతి)
శ్రీ భవాని I.T.I. కాంపౌండులో
రంగనాయకులపేట-నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

సమ్మె
ఎన్జీవోలసమ్మె ఏట్లాట్ల పెంపించి
ఆపటిండి కవికి అన్ని తెలుసు,
ఊళ్ళో పెత్తనమ్ము ఉడుకెత్తురుతుంత్రి!
ముందుముందుమ్ము వెనుకగొయ్యి! వద్దు!

చెప్పదగినదేదొ చెప్పు యిటకముందు
వున్నవాస్తవాన్ని విన్నవించ
తీరపోక తప్పదాక, అంతకుమించి
వ్రాసేదేంటి? వ్రాసి చేసేదేంటి?

ఉభయతారకంగ వుంటుంది కలదూర్పు
తెంపు ముసుపులాల తన్నిపోవన,
వదలసుగొర్రె అన్ని వదిలేక, యింతైన
వుంది కరుచుకోని పూసలాడు!

జవాబు
వారమైంది జాబువచ్చి ఓ అబ్బాయి
తీరపోక నీదు తెల్విజూస్తె
మతిస్థిరంల పట్టుమర్యాదలనతేల
కల్పరేదు తల్లి కడుపుతీప!

దొంగిలిసైతప్పు దొడుకుంటేతప్పు
అవసరమ్ముకొద్ది ఆశ్రయిస్తే
అడిగిపుచ్చుకుంటి అడిచెడ్డ, నామూప?
కడుపుమంట యీర్ష్య దుడుకునోడు!

పిలిచియిచ్చేవాళ్ళు పెద్దోళ్ళకాలంలో
ఆదరించెవాళ్ళు అక్కర్లక
లిచ్చి, ఆదినాలు యికరావు రాబోవు
కలికమునకుయేని కానరావు!

మాజీ ముఖ్యమంత్రి
మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి
కాంగిరెసులో తిరిగి కలసినట్టు
వార్త పత్రికల్ల వస్తె నిన్నొమొన్న
పారజూచ కవిని పరవశించ!

అందరేకమైయ్యి యైకమత్యంగుంటె
కలసిమెలసి తాము కాంగ్రెసోళ
అంధ్రరాష్ట్రమింక అమరాలయముగాక
మారిపోద్ది చెడక తిరిపోద్ది!

ఇచ్చినారుమనకుదెచ్చి స్వాతంత్ర్యాన్ని
నెహ్రూ గాంధిలాంటి నేతలెంద్రొ
చేతులార దాన్ని చెడగొట్టుకోరాదు
పోతెరాదు రాజనీతిగాదు!

నిరంజన్
జంతదంకజేసి ఏడేదొ వ్రాశారు
నన్నుగూర్చి తాము, నాగరికులు
తప్పుతారుకాద, నగుబాటు తదగుర్తొ
ఎక్కువైతె చేదు ఏవగింపు!

అయ్యప్పస్వామి
దిక్కుదిక్కులకును దిగబ్రాకె అయ్యప్ప
స్వామి పండితులకు పామరులకు
ఈ దినాల్లొ అయ్య ఇటువెల్సె దేవాది
దేవుడాయన్న అయ్యె దిక్కుమొక్కు!

ప్లానింగ్ బోర్డు
(4 వ పేజీ తరువాయి)

మూడేళ్ళలో సోమశిల రిజర్వాయరులో 78 టి. ఎం. సి., కండలేరు రిజర్వాయరులో 69 టి ఎం సి. నీళ్ళు నిల్వచేయడానికి వీలుగా వచ్చేసంవత్సరం బడ్జెటులో నూరు కోట్లు కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రికి తాము సూచించినట్లు శ్రీనివాసులురెడ్డి చెప్పారు. కృష్ణ నీళ్లు అడిగితే సోమశిలం ప్రాజెక్టేపోతుంది సుమా అన్నాడు శీనయ్య మొదటవుండు పెట్టింది మంత్రిగారేకదా? అనంత సాగరం చెరువును రిజర్వాయరు చేయమన్నాడు ఆత్మకూరు ఎం. ఎల్. ఎ. డాక్టర్ సుందరరామిరెడ్డి. సోమశిలకు ఆంధా? అందరూ వితనాలు కోసు కుంటున్నప్పటికి ఎన్టీఆర్‌గారి సర్వీడి విత్తనాలు, ఎరువులు ఏవి అని యానాది రెడ్డి, డాక్టర్ సుందరరామిరెడ్డి ఇక్కా వెంకయ్య, కె. వి. సుబ్బారెడ్డి నిలదీసి అడిగారు. సమితికి రెండు లక్షల ఇద్దారని, ఆ నిధులతో విత్తనాలు, ఎరువులు పంపకమవుతున్నాయని కలెక్టరుగారు జవాబు చెప్పారు. ఏ సమితిలో పంపకం చేస్తున్నారండి?

ఈ క్రింది 18 మండలాలలో ఒక్కోటి 12 లక్షల ఖర్చుతో మండల కార్యాలయాలు నిర్మిస్తారని శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పారు - సీతారామపురం, మనుబోలు, దోగోలు, వరికుంటపాడు, దగదర్తి, బిట్రగుంట, కలిగిరి, ఎ. ఎస్. పేట, అనుమసముద్రం, కొండాపురం, మర్రిపాడు, చిల్లకూరు, పెళ్ళకూరు, కోడవలూరు, సంగం, బుచ్చి, వింజమూరు, బాలాయపల్లె. ★

పంచాంగం

మార్గశిర మాసం
డిశంబరు 2 వ తేదీ నుండి డిశంబరు 31 వ తేది వరకు మార్గశిర మాసం.

జ్యేష్ఠా కార్తె
2-12-86 వ తేది మంగళవారం రాత్రి 12-47 గంటలకు జ్యేష్ఠా కార్తె ప్రవేశం, స్వల్పవృష్టి.

నవంబరు తిథులు
29 శని త్రయోదశి రా 2-36 గం. వ
30 ఆది చతుర్దశి రా 12-19 గం. వ.

డిశంబరు తిథులు
1 సోమ అమావాస్య రా 10-18 గం వ
2 మంగళ మార్గశిర శుద్ధ పాడ్యమి రా 8-02 గం వ.
3 బుధ విదియ సా 5-33 గం. వ.
4 గురు తదియ ప 3-21 గం. వ.
5 శుక్ర చవితి ప 1-08 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

'జర్నలిస్టిక్ ఎన్‌సైక్లోపీడియా' జి. కె. రెడ్డి

(2 వ పేజీ తరువాయి)

పత్రిక ఢిల్లీ అధిపతి శ్రీ జి. కె. రెడ్డిని సన్మానించారు. దేశ విఖ్యాతిగాంచిన తెలుగువాడైన జర్నలిస్టు ఈనాడు జి.కె. రెడ్డిగారి కంటే వేరొకరులేరు. దీన్నిబట్టి రాజలక్ష్మి ఫౌండేషన్‌ఎన్నిక ఎంతసముచితమైందో, సమున్నతమైందో తెలిసికోవచ్చు. నవంబరు 19- ఫౌండేషన్ స్థాపకుడు, మేనేజింగు ట్రస్టీ అయిన శ్రీ పి. వి. రమణయ్య రాజా జన్మదినోత్సవము. అంటే శ్రీ రమణయ్యరాజాగారి జన్మదినంకూడా, ఫౌండేషన్ స్థాపనలో ఆయన సంకల్ప హృదయవిశాలత సార్థకత చెందినట్లే. ఈ సన్మానోత్సవ వేడుకగా మేళవించి పోయిందన్నమాట!

సభకు మాజీ కేంద్రమంత్రి, భారతీయ విద్యాభవన్ ఉపాధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. వ్రాతలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు, నిర్భీకత, బాధ్యతతోకూడిన సద్విమర్శ, సత్ఫలాలు, జర్నలిస్టుగా సంయక్‌దృష్టి జి.కె. రెడ్డిగారి ప్రత్యేకతలని, వారి వ్రాతలు పాఠకులకేకాకుండా, బాధ్యతగల పదవులలో వున్న పెద్దలకుకూడా ప్రయోజనకరంగా వుంటాయని సుబ్రహ్మణ్యంగారు వెలిబుచ్చారు. జి. కె. రెడ్డిది సంచలనాత్మక జర్నలిజం కాదని, ముఖ్యమైన విషయాల్లో ఆయన వూహాగానాలు వాస్తవాలవుతుంటాయని అయనన్నారు, జర్నలిజాన్ని వదలిన తర్వాత రాజకీయాలలో మాత్రం చేరవద్దని జి. కె. రెడ్డికి శ్రీ సుబ్రహ్మణ్యం సలహా ఇచ్చారు.

"జి. కె. రెడ్డి విశ్వవిద్యాలయాలలో పెద్దపెద్ద డిగ్రీలు పొందలేకపోయినా విశ్వ న్నె చదివారు. ఆయన డాక్టర్లకే డాక్టర్." అని ప్రశంసించారు హైదరాబాదు నుండి ప్రత్యేకంగా ఈ సభకు విచ్చేసిన డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు ప్రసంగిస్తూ- "నేను, జి. కె. రెడ్డి నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థులం. చదువుతున్న రోజుల్లోనే ఆయన ఎవ్వరికి చెప్పకుండా బొంబాయి వెళ్ళారు. అక్కడ పాత్రికేయుడై, కాశ్మీర్‌వెళ్ళి ఢిల్లీవచ్చి స్థిరపడ్డారు. అప్పుడు ఆయన అలావెళ్ళకపోతే ఇలాంటి జి. కె. రెడ్డి మనకు లభించేవారుకాదు. కొన్నికొన్ని సంఘటనలు మంచికే సంభవిస్తాయి" అన్నారు శ్రీ గోపాలరెడ్డి.

"జి. కె. రెడ్డి ఒక జర్నలిస్టిక్ ఎన్‌సైక్లోపీడియా. జరుగబోయే సంఘటనలను గూర్చి ముందుగానే తెలియజేయడం జి. కె. రెడ్డిలోని విశేషం. సరైనవారికి సముచితమైన సత్కారం ఇది. అందుకు శ్రీ రమణయ్యరాజా అభినందనీయులు" అనికూడా అన్నారు శ్రీ గోపాలరెడ్డి.

భావితరాలవారికి మార్గదర్శకంగా వుండే పునర్నిర్వచనలు చేయాలని జి. కె. రెడ్డిగారిని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు డాక్టర్ కె. రాజ్యలక్ష్మి కోరారు.

జి. కె. రెడ్డిని "జర్నలిస్టిక్ చర్చిల్" గా అభివర్ణించారు తమిళనాడు పరిశ్రమలశాఖ కమీషనర్ శ్రీ వి. సెల్వరాజ్.

పాత్రికేయుడు శ్రీ బి ఎస్. ఆర్. కృష్ణ ప్రసంగిస్తూ-" హిందూ పత్రికను శ్రీ ఎన్. రాం కొత్త పంథాలోకి మళ్ళిస్తే, దానికి జి.కె. రెడ్డి 'పర్‌ఫెక్షన్' తెచ్చారు ఏవిషయంలోను రాజీపడకుండా నిర్భయంగా, సూటిగా వ్రాసి, తన రచనలద్వారా దేశప్రజలకు నిరంతరం సేవచేస్తున్న జి. కె రెడ్డి మిక్కిలి అభినందనీయులు" అన్నారు.

అధ్యక్షోపన్యాసానంతరం శ్రీ రమణయ్యరాజా జి. కె. రెడ్డిగారిని పూలమాలతో, పట్టువస్త్రాలతో, పదిహేనువేల చెక్కుతో సత్కరించారు. ప్రశంసాపత్రాన్ని శ్రీమతి పావుకార్ జానకి చదివారు.

చివర్న జి. కె రెడ్డిగారు సన్మానానికి కృతజ్ఞతలుచెప్తూ, "పత్రికలు నిర్మాణాత్మకవైఖరిని అవలంబించాలనేది నా అభిమతం. సద్విమర్శలుచేస్తూ సూచనలిస్తూ సహకరించాలితప్ప, విమర్శలు చేసి వదలివేయడం వుచితంకాదు నేను ఆశావాదిని, పత్రికా వ్యాసంగంలో నేను ఆ దృక్పథంతోనే పనిచేశాను" అన్నారు శ్రీ జి. కె రెడ్డి.

కుమారి కాంతి సభా ప్రారంభంలో స్వాగతం పలికారు. శ్రీమతి పావుకారు జానకి వ్యాఖ్యాతగా హుషారుగా వ్యవహరించారు. శ్రీ రావి కొండలరావు వందన సమర్పణచేశారు. మానో యాక్టర్ శ్రీ ఆర్. కె రావును ఫౌండేషన్ పక్షంగా శ్రీ అక్కినేని వెయ్యినూటపదార్లతో సత్కరించారు. ప్రత్యేక ఆహ్వానితులకు ఫౌండేషన్ ట్రస్టీ శ్రీ వెంకటరావు గౌరవ సూచకంగా మెమెంటోలు బహూకరించారు. వేదిక నలంకరించిన పెద్దలకు, ముఖ్య అతిథులకు పట్టువస్త్రాలు ఇచ్చారు. ఆహూతులందరూ రమణయ్య రాజాగారికి శతాయుష్మాన్భవ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

చివర్న శ్రీ వెంపటి చినసత్యం ఆధ్వర్యంలో కుమారి కమలారెడ్డి, శశికళల కూచిపూడి నృత్యాలు హృదయానికి విందుచేశాయి. ★

రుచి, శుచులతో పసందైన పదార్థాలు -
నిశార్సయిన పానీయాలకు నిలయం

నిర్మల బార్ & రెస్టారెంట్
ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు

వెన్నెలలో ప్రేయసి ఒడి వెచ్చదనం
సెలయేటి గలగలల సంగీతం
కలగలిపిన మధురానందం
మీ కందిస్తాం, రండి, మా సేవలందుకోండి!

కిన్నెరసాని స్పెషల్ రూమ్-
ప్రతి విషయంలోనూ ప్రత్యేకతల మయం!

కోరిన వెంటనే మీకు సప్లయిచేయు
స్టివర్డ్, బేరర్స్ సేవలందుకోండి.

మీ
అయ్యపురెడ్డి,
మేనేజింగ్ పార్ట్‌నర్.



మార్టేరు వరి పరిశోధనాలయం

ఆంధ్రను ధాన్యలక్ష్మిని చేసిన మార్టేరు వరి పరిశోధనాలయం

డాక్టర్ జి. వెంకటరావు

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థగావున్న మార్టేరు వ్యవసాయ పరిశోధనాస్థానము 1925వ సంవత్సరములో గోదావరినదికి (వశిష్ట నదికి) 8 కిలోమీటర్ల దూరంలోను, సముద్రానికి 30 కిలోమీటర్ల దూరంలోను పశ్చిమగోదావరిజిల్లా యందుగల మార్టేరు గ్రామమునందు స్థాపించబడింది. ఈ పరిశోధనా స్థానముయొక్క విస్తీర్ణము 21.7 హెక్టార్లు (50 ఎకరములు) తో మొదలు పెట్టి, తిరిగి 1980-81 వ సంవత్సరములో 31.7 హెక్టార్లకు (75 ఎకరములు) పెంచటం జరిగింది. ఇందులో రోడ్లకు, భవనాలకు, కాలువలకు 4.7 హెక్టార్ల భూమి పోగా, మిగిలిన 27 హెక్టార్ల భూమిలో వరిపైరుపై పరిశోధనలు నిర్వహించబడుచున్నవి. ఈ పరిశోధనా స్థానములోని భూమి సారవంతమైన నల్లరేగడినేలలు అవటమేకాకుండా, సాగునీరు వాడే గోదావరినీరు ఎక్కువ ఒండ్రుమట్టితో కలిసివుండటంవలన, తక్కువ ఎరువులతో అత్యధికపంట పండుతుంది. ఈ ప్రాంతం సముద్రానికి 5 మీటర్ల ఎత్తులో వున్నది, సగటు సంవత్సర వర్షపాతం 1263 మిల్లీమీటర్లు, అత్యధిక ఉష్ణోగ్రత 28.5-38.9°C, కనిష్ట ఉష్ణోగ్రత 20.0-27.5°C వరకు వుంటుంది. గాలిలో తేమ సగటున 80 శాతం వుంటుంది.

పాత వరిరకాలు

పరిశోధనాస్థానము ప్రారంభం నుండి 1955 వరకు దేశవాళిరకాలైన అక్కుళ్లు, బసంగి, కృష్ణకాటుకలు, కుసుమ, కొణామణి, అర్రగడ, ప్రయాగ మొదలయిన సార్వాపంట (ఖరీఫ్) రకాలు: కోడిబుడము, కోడిజెల్ల వంటి మెట్ట వరి రకాలు, దాళ్వాపంటకు (రబీపంటకు) పనికివచ్చే గరికసన్నము, దాళ్వసన్నము, ఎర్రబసంగి వంటి 23 వరిరకాలను విడుదలచేయటం జరిగింది (యంటియు 1 నుండి యంటియు 23 వరకు) మనదేశంలో వున్న వరి పరిశోధనాస్థానాలలో అగ్రగామిగా గుర్తించబడి రైతుల మన్ననలను పొందగలిగింది ప్రత్యేకంగా 1964 వరకు అక్కుళ్ళు, (యంటియు 1, 2), బసంగి (యంటియు 3, 20), కృష్ణకాటుకలు (యంటియు 5, 10) రకాలు కృష్ణా-గోదావరి జిల్లాలలో 100 శాతం మాగాణిలో పండించబడుతూ వుండేవి. కానీ, ఈ రకాలన్నీ పొడుగురకాలు అవటంవల్ల పడిపోవటం, ఎక్కువ ఎరువులను భరాయించుకోలేకపోవటం, తక్కువ దిగుబడులను యివ్వటం జరిగేవి. అత్యధిక దిగుబడి ఎకరానికి 2 టన్నులుగాను, సగటు దిగుబడి 1.3 టన్నులుగాను వుండేది.

తొలి విప్లవం

1964 రబీపంటలో పొట్టిరకము తైచుంగ్ నేటివ్-1 రకాన్ని వేసి భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎకరానికి 3.3 టన్నులు (44 బస్తాల) వరిపంట పండించి మార్టేరు వరిపరిశోధనాస్థానము రికార్డు సృష్టించింది. అప్పటినుండి వరి పరిశోధనలలోను, వరిపంట దిగుబడులలోను విప్లవాత్మకమైన మార్పువచ్చింది. ఈ మార్పువల్ల యితరదేశాల నుండి బియ్యం దిగుమతిని మానివేయటమే కాకుండా, బియ్యం ఎగుమతిచేసే దేశాలలో భారతదేశంకూడ చేరింది. కానీ, ఈ పొట్టిరకాలు తైచుంగ్ నేటివ్-1, ఐ.ఆర్ 8 మొదలయినవి అగ్గితెగులుకు, ఆకుఎండు తెగులుకు, దోమపోటుకు నిలయాలుగా మారి కొద్దికాలంలోనే పంట దిగుబడులు తగ్గసాగినవి.

శాస్త్రజ్ఞులు చేసిన సమన్వయ కృషి ఫలితంగా స్థానిక పొడుగురకాలైన అక్కుళ్ళను, ఐ. ఆర్. 8 తో సంకరపరిచి గౌతమి (యంటియు 8002), వశిష్ట (యంటియు 8089), అక్షి (యంటియు 8024) అనేరకాలను, మరియు బసంగి వరిరకాన్ని ఐ. ఆర్. 8 తో సంకరపరిచి ప్రభాత్(యంటియు3626) అనే మేలైన అధిక దిగుబడి వరిరకాలను విడుదలచేయటం జరిగింది.

మసూరి పరంపర

కొద్దికాలానికి 'మసూరి' అనే వరిరకం, తక్కువ ఎరువులతో ఎక్కువపంట పండటంవల్ల, బియ్యంనాణ్యత బాగావుండటంవల్ల బాగా వ్యాప్తిలోకి రావటం జరిగింది. కాని ఈ వంగడము వర్షాలలో కోతకు రావటం, పైరు బాగా ఎదిగిపడిపోవటం, వర్షముపడినట్లయితే ధాన్యం గింజలు వెన్నులపైనే మొలకెత్తటంవల్ల రైతులకు ఎక్కువ నష్టం వచ్చేది. అందుచేత ఈ రకం ధాన్యం గింజలరంగు, బియ్యం నాణ్యత తగ్గకుండాను, పైరు పడిపోకుండాను, ధాన్యంగింజలు వెన్నులపై మొలకెత్తకుండా వుండేవిధంగా వరి రకాలను తయారుచేయటంజరిగింది. ఈ పరిశోధనలలో మసూరి రకాన్ని విజయ అను రకముతో సంకరపరిచి 'విజయ-మసూరి' (యంటియు 4407), సౌభాగ్య (యంటియు 4569) అనే అధిక దిగుబడి వరిరకాలను విడుదలచేయటం జరిగింది. తరువాత మసూరిని వశిష్ట రకముతో సంకరపరిచి 'స్వర్ణ' (యంటియు 7029) రకాన్ని మార్టేరు స్వర్ణోత్సవ సమయంలో విడుదలచేయటం జరిగింది. ఈ స్వర్ణ రకము తక్కువఎరువులతో అధికదిగుబడి నివ్వటమేకాకుండా, బియ్యం నాణ్యతకూడ బాగుండటంవల్ల తక్కువ వ్యవధిలో ఎక్కువ విస్తీర్ణములో ఈ రకం పండించబడుచున్నది. ఈరకం ముంపునుకూడ చాలావరకు తట్టుకోగలదని 1986 వ సంవత్సరం గోదావరి వరదసమయంలో పూర్తిగామునిగి, తిరిగి చిగురించి పైరు బాగావుండటంవల్ల నిర్ధారణ అయినది.

వజ్రం, ప్రతిభ

సుడిదోమ అను దోమపోటువల్ల రైతులు ఎక్కువ నష్టపోతూ వుండటంవల్ల దోమపోటును తట్టుకోగల వరిరకాల ఉత్పత్తి ప్రారంభించబడి, భారతదేశంలో మొట్టమొదటిసారిగా దోమపోటును తట్టుకోగల అధికదిగుబడి వరిరకాలు, అంటే వజ్రము (యంటియు 5249) మరియు ప్రతిభ (యంటియు 5293) విడుదలచేయబడినవి ఇవి దోమపోటును తట్టుకొని అధికదిగుబడులనివ్వటంవల్ల కృష్ణా-గోదావరి జిల్లాలలో చాలావిస్తీర్ణంలో వ్యాపించి పండించబడుతున్నవి ఈ రకాలు ఖరీఫ్ కాలములో మంచిరకాలు అవటంవల్ల అగ్గితెగులు సమస్య లేదు. ఆకుఎండుతెగులును తట్టుకోగలవు. ఈ రకాలేకాకుండా రైతుప్రదర్శనా మడి పరీక్షలలో దోమపోటును తట్టుకోగల యంటియు 2067 మరియు యంటియు 2077 వున్నవి ఇవికూడ దోమపోటును తట్టుకొని అధికదిగుబడి నిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

రబీపంటకు సరిపడు అధిక దిగుబడి వరిరకాలు అంటే దోమపోటుకు, అగ్గితెగులుకు తట్టుకోగల యంటియు 7014 మరియు ఉల్లికోడుకు, తెల్లకంకికి తట్టుకోగల యంటియు 9842 అనే రకాలు రైతు ప్రదర్శనామడిపరీక్షలలో వున్నవి

'ధాన్యలక్ష్మి'

అంతేగాకుండా ఇతరదేశాలనుండి మనదేశంలోని ఇతర పరిశోధనాస్థానములలో తయారైన వరిరకాలు యిక్కడ పరీక్షింపబడి, అనువైన అధికదిగుబడి వరిరకాలు రైతులకు అందించటం జరుగుతున్నది. అటువంటి వరిరకాలలో బాపట్ల వరి పరిశోధనాకేంద్రంలో తయారై రబీకంటకు అనువగు ధాన్యలక్ష్మి (బిపిటి 1235) ని, ఫిలిప్పైన్స్ అంతర్జాతీయ వరి పరిశోధనాస్థానంలో తయారైన ఐ. ఆర్. 62, ఐ. ఆర్. 64 రకాలను, హైద్రాబాద్ రైస్ డైరక్టరేట్‌లో తయారైన రాశి (ఐ. ఇ. టి. 1444), ప్రకాష్ (ఆర్. పి. 4-14) వరిరకాలను కృష్ణా-గోదావరి జిల్లాలలో రబీ పంటకు అనుకూల రకాలని రైతులకు తెలియచేయటం జరిగింది. ఈ పరిశోధనల ఫలితంగానే గోదావరిజిల్లాలో రబీపంటకు ఎక్కువ విస్తీర్ణంలో ధాన్యలక్ష్మిని (బి. పి. టి. 1235) వేయటం జరుగుతున్నది. ధాన్యలక్ష్మి తరువాత ఐ. ఆర్. 62, ఐ. ఆర్. 64 ఎక్కువ విస్తీర్ణములో వేయబడుచున్నవి.

సంకర వరిరకాలు

అధికదిగుబడి నీయగల హైబ్రిడ్ వరిరకములు ప్రవేశపెట్టుటవలన, వరిలో అధికపంటలు పండించి పెరుగుతున్న జనాభాకి సరిపడు ఆహారము ఉత్పత్తి చేయటమే కాకుండా, యితరదేశాలకుకూడ ప్రస్తుతం భారతదేశం బియ్యాన్ని ఎగుమతి చేయగలుగుతున్నది. కానీ, ఈ శాస్త్రాంశము నకు భారతదేశపు ఆనాలా వందకోట్లకు చేరగలదని భావించబడుతున్నది. అటువంటి పరిస్థితులకు ఇప్పటినుండే మనం యింకా ఎక్కువ అధికదిగుబడినీయగల వరి రకాలను తయారు చేయవలసిన అవసరం ఎంతైనావుంది మనదేశంలో అత్యధిక దిగుబడి ఎకరానికి 3 టన్నులు అంటే, చైనాలో సంకర వరి రకములతో ఎకరానికి 4 టన్నులు పైగా పండించుతున్నట్లు రికార్డులు తెలుపుతున్నాయి; యిటువంటి సంకర రకములు ప్రస్తుతం మనదేశంలో జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటలలో తయారు చేయటం జరుగుతున్నది. యిది, వరిలో కూడ ప్రవేశపెట్టటానికి మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానములో పరిశోధనలు జరుగుచున్నవి. (సశేషం)

చిత్రసమీక్ష

(7 వ పేజీ తరువాయి)

కోవటంతో, శ్రీనాథ్ పాత్ర వైచిత్ర్యం దెబ్బతిన్నది. ఆ పాత్ర ఆలోచనా స్థాయి లేని సామాన్యపాత్ర అయిపోయింది. ఇలాంటి అనుచితమైన సన్నివేశాలు, సందర్భాలు ఎన్నో!

అయితే పరీక్షహాల్లో ఒకరి బదులు మరొకరు పరీక్ష రాయడాన్ని ప్రతిఘటించిన టీచరు బలికావటం, ఆమెను హత్యచేసి ఆత్మహత్యగా చిత్రించమని డాక్టరును వేధించడంలాంటివి నడుస్తున్న ఘోరాలు. ఈ నేరాల్ని కళ్ళకుకట్టేలా చిత్రీకరించగల్గాడు దర్శకుడు.

తిడిగుంట రామచంద్రమూర్తి మాటలు శక్తివంతంగా లేకపోయినా పేలవంగా మాత్రం లేవు, 'కోర్టును టెన్నిస్ కోర్టుగా వాడుకుంటున్నారు' లాంటి చక్కని ప్రయోగాలున్నాయి ఆయన సంభాషణల్లో!

నటనాపరంగా రాజశేఖర్, జయచిత్రలు ఫర్వాలేదనిపించినా భాషోచ్ఛారణలో పొరపాట్లు కొట్టవచ్చినట్లు కనబడతాయి. జయచిత్ర మాటల్లో మరీ ఈ లోపం ఎక్కువ. జ్యోతిగా అరుణ చక్కగా నటించింది. నూతనసటులందరూ ఆ పాత్రల్లో సమర్థవంతంగా నటించారు. ★

బైండింగ్ వైర్ & H.B. స్టీల్ వైర్


4 గేజి నుండి 20 గేజి వరకు ఎంతకావలసినా హోల్‌సేల్‌గాను రీటైల్‌గాను సరసమైన ధరలకు లభించును.

దేవరాయ వైర్స్ లిమిటెడ్

వి.1, ఎ. పి. ఇండస్ట్రియల్ ఎస్టేట్

కర్నూల్ రోడ్డు-ఒంగోలు-523 002

ఫోన్ : ఆఫీసు 3112 ఇల్లు 3110





నూతన దేవాలయమున ప్రతిష్ఠించనున్న
శ్రీ స్వామి అయ్యప్ప పంచలోహ విగ్రహము

శ్రీ స్వామియే శరణం అయ్యప్పా

శ్రీ స్వామి అయ్యప్ప మండలదీక్ష

శాంతిమహాయజ్ఞములు 40 రోజులు

నెల్లూరు పట్టణమున కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకు ఆవరణమున శ్రీ అరవిత్తుల విశ్వనాథ శ్రౌతులవారి ఆధ్వర్యములో జరుగుచున్నవి.

పరమ పావనము, మిక్కిలి సంతోషప్రదమగు అపురూప అభినవ శబరిగిరి సీమల దృశ్యమును సర్వాంగ సుందరంగా బ్యాంకి ఆవరణలో మనోజ్ఞంగా నెలకొల్పాము, భక్తుల దర్శనార్థమై శ్రీ స్వామి అయ్యప్ప పంచలోహ విగ్రహాన్ని బ్యాంకి ఆవరణలో వుంచియున్నాము. భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించుకొని తరించ ప్రార్థన.

ఈ మహాయజ్ఞములో వారి వారి గోత్ర నామములతో జన్మనామ నక్షత్రములతో పూజ హోమము చేయదలచినవారు రూ. *101.00* లు స్వామివారికి రుసుము చెల్లించి సకుటుంబ సపరివారంగా పాల్గొనమని మా ప్రార్థన.

తమిళనాడు వా॥ గంధర్వగానజ్యోతి; కళైమామణి బిరుదాంకితులు

కె. వీరమణి గారిచే 3-12-86 తేది గొప్ప పాటకచేరి



శ్రీ కె. వీరమణి

-: 29-11-86 తేది నుండి వారంరోజుల వరకు జరుగు కార్యక్రమములు :-

29-11-86 తేది శనివారం	సా॥ 8 గం॥	నుండి శ్రీ బాలత్రిపురసుందరి నృత్యనికేతన్ వారిచే 'కూతిపూడి నృత్యప్రదర్శన.
30-11-86 తేది ఆదివారం	,,	నాట్యాచార్య శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి (జైహింద్ నృత్యమండలి) గారి శిష్యబృందముచే 'భరతనాట్యములు'.
1-12-86 తేది సోమవారం	,,	శ్రీమతి ఎన్. సరస్వతీ భాగవతారిణి గారిచే 'లవకుశ' హరికథాగానం.
2-12-86 తేది మంగళవారం	,,	శ్రీ పాటూరు శ్రీనివాసులు, నాగమణి, శ్రీ డి. వ్రహ్మశర్ గార్లచే 'పాటకచేరి'
3-12-86 తేది బుధవారం	,,	గంధర్వగానజ్యోతి కళైమామణి, శ్రీ కె. వీరమణి మద్రాసు వారిచే శ్రీ స్వామి అయ్యప్ప భక్తిగీతములు.
4-12-86 తేది గురువారం	,,	శ్రీమతి ఐ. శర్మగారిచే 'వల్లి కళ్యాణం హరికథాగానం.
5-12-86 తేది శుక్రవారం	,,	శ్రీమతి వరనక్షీలక్ష్మణ ఎ.ఐ.ఆర్. గారిచే భక్తిగీతాలు, గానం.
6-12-86 తేది శనివారం	,,	'మధురగాయక' శ్రీ ఆర్రా కృష్ణమూర్తి ఎ.ఐ.ఆర్, గారిచే 'భక్తిరంజని పాటకచేరి.

-: శాంతిమహాయజ్ఞ నిర్వహణ కమిటీ :-

1) శ్రీ పి గోపాల్‌రెడ్డిగారు, సోషల్ వర్కర్, ఎ. కె. నగర్, నెల్లూరు
2) శ్రీ ఏనమల బలరామయ్యగారు, కంట్రాక్టరు
సి ఎ.ఎం, హైస్కూలు కాంపౌండు. నెల్లూరు.
3) శ్రీ వి. గంగాధరరెడ్డిగారు, శ్రీ వెంకటరమణ రిక్షింగు, పొగతోట-నెల్లూరు.
4) శ్రీ పూటుకూరు బ్రహ్మారెడ్డిగారు, కాశర్లవారి వీధి-నెల్లూరు.
5) శ్రీ పి.టి. రంగరాజాగారు అండ్ బ్రదర్స్, శ్రీరంగరాజపురం-నెల్లూరు.
6) శ్రీ కేశిరెడ్డి రమణయ్యగారు, పెట్టిగుంట రోడ్డు వుడ్‌హవుస్ సంగం-నెల్లూరు.
7) శ్రీ సాయిరాం సింగు పి టి. సోపాలాచారి పెట్రోలు బంకు-నెల్లూరు
8) శ్రీ ఈశ్వరరెడ్డిగారు, కిసాన్ నగరు-నెల్లూరు.
9) శ్రీ జానకిరామస్వామిగారు-నెల్లూరు.
10) శ్రీ సిహెచ్. అనంతసోపాల్‌గారు, కంసాలివీధి-నెల్లూరు
11) శ్రీ ఎం.వి. నారాయణగారు, వెంకట్రామపురం-నెల్లూరు
12) శ్రీ పి.ఎస్.ఎన్. లక్ష్మీనారాయణ గురుస్వామిగారు,
హరిహరపుత్ర సమాజము-నెల్లూరు.
13) శ్రీమతి యర్రబాల తాతేశ్వరమ్మగారు. క్యాతివగరు-నెల్లూరు
14) శ్రీమతి అత్తివరపు రాధమ్మగారు, పొన్నలి కాలని-నెల్లూరు.
15) శ్రీ వి. గురువారెడ్డిగారు, వెంకటరమణ సమాజం, ఆర్.ఆర్. స్ట్రీటు-నెల్లూరు.

శ్రీ స్వామి అయ్యప్ప సేవాసమాజము,

నెల్లూరు, ఫోన్ నెం. 6542 పి. పి.